# జీవిత సభ్యత్వం

## 2011 ఏప్రిల్–మే లలో పంపిన వారి వివరాలు

| క్ర.సం | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1 | ఏప్రిల్ 2011 | జె. బాబూ రావ్, విశాఖపట్నం | 1000.00 |
| 2. | ఏప్రిల్ 2011 | బద్దేపురి శంకర్, కరీంనగర్ | 500.00 |
| 3. | ఏప్రిల్ 2011 | తాళ్ళ నాగేశ్వర రావు, పెడన, కృష్ణాజిల్లా | 1000.00 |
| 4. | ఏప్రిల్ 2011 | జంగంపూడి మాధవరావు, బొబ్బిలి, | 1000.00 |
| | | **మొత్తం** | **3,500.00** |

# జీవిత–వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/– (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/– చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది.
4. వార్షిక సభ్యత్వం రూ.100/– 6) బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

**మా అడ్రస్: ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్,**
**యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ,**
**సికింద్రాబాద్–500 087, ఫోన్: 99595–53218.**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

RNI No. APTEL/2002/7310,
Postal Concession: R&D/RNP/HSE/789/2009-11, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి :11 సంచిక: 1 హైదరాబాద్ 2011 మే పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/–**



Dr. G.S.N.Moorty with Avatar Meher Baba at Poona in East-West Gathering-1962

# కరీంనగర్ జిల్లాకు మెహెర్‌నాథ్ కల్చూరి

**2011 జూన్ 4,5 తేదీలలో**

కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్ల సెంటర్ 28వ వార్షికోత్సవం సందర్భంగా జూన్ 4, ఉదయం 7 నుండి 2 గంటల వరకూ ప్రత్యేక సహవాస్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు శ్రీ బద్దెపురి బాలయ్య తెలిపారు. అలాగే, అదే రోజు సాయంత్రం 6 నుండి 9 గంటల వరకూ కరీంనగర్‌లోని సాయినగర్ బాబా సెంటర్‌లో సత్సంగ్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు శ్రీ యన్. నరసింహారావు తెలిపారు. కాగా, జూన్ 5, ఉదయం 7 గంటల నుండి 5 గంటల దాకా తెట్టెకుంట అగ్రహారంలోని బాబా సెంటర్ 9వ వార్షికోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేసినట్లు శ్రీ దుగ్యాల ప్రభాకర్ తెలిపారు. ఈ మూడు కార్యక్రమాలకు మెహెరాబాద్ నుండి ప్రత్యేక అతిథులుగా విచ్చేస్తున్న శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరి, శ్రీమతి రాజశ్రీ కల్చూరిలతోపాటు పలువురు బాబా ప్రేమికులు హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి పాల్గొంటున్నట్లు శ్రీ దుగ్యాల తెలిపారు. మరిన్ని వివరాలకు శ్రీ దుగ్యాల ప్రభాకర్ (9441865485) సంప్రదించగలరు.

# మెహెరాబాద్‌లో ప్రాక్‌పశ్చిమ స్వర్ణోత్సవాలు

## నవంబరు 2012లో

2012 నవంబరులో మెహెరాబాద్‌లో East West Gathering 50th Anniversary నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచార భోగట్టా. 1962లో పూనేలో మెహెర్‌బాబా ప్రాక్‌పశ్చిమ సమావేశాలు నిర్వహించిన సంగతి బాబా ప్రేమికులకు తెలుసు. ఈ సమావేశాలు జరిగి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా, ఆనాటి మధుర స్మృతులు స్మరించుకునేలా, 2012 నవంబరు 1నుండి 4 వరకూ ఓ నాలుగు రోజులపాటు ఈ సంబరాలు నిర్వహించనున్నారు. 1962 **East West Gathering**లో పాల్గొన్న బాబా ప్రేమికులు ఈ కార్యక్రమాల్లో ప్రత్యేకంగా పాల్గొని తమ అనుభవాలు వివరించాలని, ఒకవేళ వారు స్వయంగా పాల్గొనలేని పక్షంలో తమ తాలూకా వివరాలను రాసి పంపాలని, వాటిని ఒక పుస్తక రూపంలో ప్రచురించ తలపెట్టినట్లు తెలిపారు. భజనలు, ప్రసంగాలు, ఫిల్ము ప్రదర్శనలతో పలు విశేష సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు, వీటిలో పాల్గొనగోరు ఆసక్తిగల బాబా ప్రేమికులు తమ వివరాలను శ్రీగోకర్ణం శ్రీవాత్సవ, మెహెరాబాద్ హిల్సులైబ్రరీ,మెహెరాబాద్, ఫోన్-0241-2548473 పంప కోరుతున్నారు.





# బాబా సందేశం

ఆధ్యాత్మిక పథంలో ముందుకు పయనించడానికి అత్యాశ, కామం, పరోక్షనిందలు అత్యంత ప్రమాదకరమైనవి. చాడీలు చెప్పడం అన్నింటికంటే అతి ప్రమాదకరమైనది. ఈ అలవాటుకు దూరంగా వుండమని అవతారుడు పలుమార్లు తన సందేశంలో స్పష్టం చేశారు.

లార్డ్ మెహెర్ – పేజీ 2359. మెహెరా మెహెర్ స్కూలు, బెంగుళూరు, వారి సౌజన్యంతో..


**గౌరవ సంపాదకులు**
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**
**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370


## లోపలి పేజీలలో...


| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | డా॥జి.ఎస్.ఎన్.మూర్తి | 6-13 |
| 3. | లేఖార్తి | 14-15 |
| 4 | మెహెర్‌బాబా చెప్పిన కథ | 16-19 |
| 5. | లార్డ్ మెహెర్ | 20-27 |
| 6. | త్రినాధ్ రథో బాబాలో ఐక్యం | 29 |
| 7. | డాన్-ఇ-స్టీవెన్సు బాబాలో ఐక్యం | 30-32 |
| 8. | లకూటే | 33-34 |
| 9. | జూబ్లీ బాబా సెంటర్‌లో యువజన సహవాస్ | 35 |
| 10 | బాటసారులు | 36-37 |
| 11. | ప్రార్థనలు | 38-39 |



**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218


### మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# మెహెరస్థాన్ ధర్మశాల 6వ వార్షికోత్సవం

మెహెరస్థాన్ ధర్మశాల 6వ వార్షికోత్సవం సందర్భంగా 2011 జూలై 31 ఆదివారం ఉదయం 7.30 నుండి సాయంత్రం 6.30 దాకా అంతర్ దేశీయ ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేసినట్లు శ్రీ వై.యస్. రావు తెలిపారు. మెహెరాబాద్ నుండి మెహెర్‌నాథ్ కల్చూరీతోపాటు మహారాష్ట్ర, ఉత్తరాంచల్, కర్నాటక, రాష్ట్రాలనుండి పలువురు బాబా ప్రేమికులు సూమారు 40 మంది ప్రత్యేక అతిథులుగా విచ్చేస్తున్నారని శ్రీ రావ్ తెలిపారు. కాగా విచ్చేసే ప్రేమికులందరి కోసం జూలై 30 నుండి బస, భోజన ఏర్పాట్లు చేశామని, కార్యక్రమంలో ప్రారంభం నుండి చివరిదాకా పాల్గొని అవతారుని ఆశీశ్శులు అందుకోవల్సిందిగా అయన కోరారు.

# కదిరి కేంద్రంలో సహవాస్

అనంతపురం జిల్లాలోని కదిరి **23.07.011** నుండి మూడు రోజుపాటు అవతార్ మెహెర్‌బాబా ప్రేమికుల సహవాస్ కార్యక్రం ఏర్పాటు చేసినట్లు ఆహ్వానం పంపారు.

# వర్ని 8వ వార్షికోత్సవం

నిజామాబాద్ జిల్లా వర్ని బాబా సెంటర్ వార్షికోత్సవం 2011 జూన్ 12న ఉదయం 9 నుండి 2 గంటల దాకా నిర్వహిస్తున్నట్లు శ్రీ జనార్ధనరావు తెలిపారు. బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొని బాబావారి ప్రేమాశీశ్శులు పొందాలని అన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక బాబా ప్రేమికులు శ్రీ హనిమిరెడ్డి (94411 34407), శ్రీ నాగరాజు ( 94416 10194) సంప్రదించగలరు.

# పత్రిక రాకపోతే..,

మెహెర్‌బాబా పత్రికను ప్రతినెలా 19 లేదా 20 నెలలో హైదరాబాద్‌లో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీ నాటికి పత్రిక మీ ముంగిట వుంటుంది. ఐతే మీ అడ్రస్‌కు పోస్టులో పత్రిక 25 వ తేదీ తర్వాత కూడా రాకపోతే ఒకటి రెండు రోజులు వేచి చూసి మరో ప్రతిక కాపీ కోసం **శ్రీ యన్. మహేశ్వర్‌రావు 040- 27964050, 9441218841, శ్రీ కె.యస్.ఓంప్రకాశ్- ఫోన్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.

**ప్రతి నెలా 20వ తేదీ కల్లా** www.srimeherbaba.com **సందర్శించగలరు. మీ వార్షిక చందా సక్రమంగా చెల్లించండి. ఆ వివరాలు మీ అడ్రస్ స్లిప్‌పై స్పష్టంగా** వుంటుంది. గమనించగలరు. ❀





## సంపాదకీయం

# ఓ దశాబ్దం

మెహెర్‌బాబా పత్రిక ప్రారంభించి దశాబ్ద కాలం నిండింది. పదకొండో ఏట అడుగిడుతున్నాం. పత్రిక ప్రారంభకాలం నుండీ మమ్ముల్ని ప్రోత్సహిస్తున్న పాఠకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు, జై మెహెర్‌బాబా తెలియజేసుకుంటున్నాం. కాగా, పత్రికలో ఎంపిక చేసుకునే అంశాలలో ఇంకా మంచి మార్పులు ఏదైనా తమరి దృష్టిలో వుంటే మాకు దయచేసి తెలియజేయవలిసింది. మీ సూచనలు మాకు మార్గదర్శకత్వం వహిస్తాయని మా నమ్మకం.

కాగా, గత పది సంవత్సరాలలో పత్రికకు జీవిత సభ్యత్వం చెల్లించిన వారి వివరాలు, వార్షిక సభ్యులు, వారు చెల్లించిన నగదును వుంచుతున్న హైదరాబాద్‌లోని బ్యాంకు ఎక్కౌంటు, బ్యాంకు డిపాజిట్లు తదితర ఆర్థికపరమైన వివరాలను మెహెర్‌బాబా పత్రికకు సంబందించిన వెబ్‌సైట్ **www.srimeherbaba.com** లో త్వరలో వుంచే ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఏర్పాట్లు 2011 మే 30 లోగా పూర్తి చేయాలన్నది మా లక్ష్యం. పాఠకులు దయచేసి నిశితంగా పరిశీలించి తగిన సలహాలు, సూచనలు ఇయ్యవల్సిందిగా కోరుతున్నాం. పత్రికలో స్థలాభావం వల్ల వెబ్‌సైట్‌లో వుంచుతున్నామని, సభ్యులు చెల్లించే నగదుకు జవాబుదారీగా వుండేలా ఇకపై పీరియాడికల్‌గా బ్యాంక్ అక్కౌంట్సును అప్‌డేట్ చేసి, ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో వుంచాలని భావిస్తున్నాం.

చివరిగా మా మనవి. మెహెర్‌బాబా మాస పత్రికను మీ స్నేహితులు, బంధువులందరికీ అందజేయండి. వారిచే జీవిత సభ్యత్వం లేదా వార్షిక సభ్యులుగా నమోదు చేయించవల్సిందిగా విజ్ఞప్తి.

విచిత్రం ఏమోకానీ, ఈ నెలలోనే అవతారునికే తమ జీవితాలను అర్పితమిచ్చిన బాబా ప్రేమికులు శ్రీయుతులు డాన్ ఇ స్టీవెన్సు, జి.యస్.యన్. మూర్తి, త్రినాధ్ రథో ఇలా ముగ్గురూ వేరు వేరు తేదీలలో బాబాలో ఐక్యమయ్యారు. వీరు ముగ్గురూ కూడా అవతారుని సందేశాలపై అనర్గళంగా మాట్లాడే గొప్ప వక్తలు.

వీరికి మెహెర్‌బాబా సంచిక పాఠకులందరి తరపున ఘనమైన నివాళులు అర్పించుతున్నాం. వారి ఆత్మశాంతికై జై మెహెర్‌బాబా అని రెండు నిముషాలు అవతారుని ప్రార్థించుదాం...

# నివాళి

# డా॥జి.ఎస్.ఎన్.మూర్తి



శ్రీ జి.యస్.యన్. మూర్తి 2011 ఏప్రిల్ 28న ఉత్తరప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో తుదిశ్వాస విడిచారు. ఆయన గత కొంతకాలంగా అస్వస్థతతో వున్నారు. అవతారుని గురించి అనర్గళంగా వుపన్యసించే డా. మూర్తి తన ప్రసంగం పూర్తవగానే, సమయాభావం వల్ల తన ప్రసంగానికి " కామా " పెడుతున్నా... "ఫుల్‌స్టాప్" కాదని చమత్కరించేవారు. మెహెర్‌బాబా పాఠకులందరి పక్షాన ఆయనకు జై మెహెర్‌బాబా. గుమ్మలూరు సత్యనారాయణ మూర్తి ఆయన పూర్తి పేరు. ఐతే, జి. యస్.యన్.మూర్తిగానే బాబా ప్రేమికులందరికీ ఆయన సుపరిచితులు.

శ్రీ జి.యస్.యన్.మూర్తి బాబా గురించి అనర్గళంగా, చక్కగా ఉపన్యాసం చెప్పగల వ్యక్తిగా, చతురోక్తులతో, సందర్భోచితంగా మెహెర్ బాబాతో తన సాంగత్యం గురించి అనేక గంటలు అలుపెరగకుండా చెప్పగల వక్తగా ఆయన అందరికీ పరిచయం. అందుకే మెహెర్‌బాబా ఆయన్ని **The Talketive Disciple of the Silent Master, 'మౌనావతారుని శిష్యుడు వాచాలకుడు'** అని అభినందించారు.





ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం వారి స్వస్థలమైనా, ఎక్కువగా పశ్చిమ బెంగాలులో ఉండేవాడినని, అయితే ప్రస్తుతం డెహ్రాడూన్‌లో ఎక్కువగా ఉండటానికి ఇష్టపడుతున్నాననేవారు. మార్చి నుంచి మే నెల వరకు ప్రతి ఏడాది డూన్‌లోనే ఉండేవారాయన. మెహెర్‌బాబాతో తన అనుభూతులు, అనుభవాలు, మెహెర్‌బాబా ఇచ్చిన అనేక సందేశాలు అందరికీ అర్థమయ్యేలాగా- చక్కగా విపులీకరించడంలో ఆయనకు ఆయనే సాటి. పలు ప్రాంతాలలో ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఇయ్యవలసిన సందర్భాలలో శ్రీ జి.యస్.యన్.ని స్వయంగా పిలిపించి, ఆయా కార్యక్రమాలకు హాజరు కావలసిందిగా పలుసార్లు ఆదేశించారు.

భగవద్గీతను ఆసాంతం ఆకలింపు చేసుకున్న వ్యక్తి శ్రీ జి.యస్.యన్. తొలినాళ్ళలో స్వామి శివానంద సరస్వతి, రిషికేష్ నుంచి మంత్రదీక్షను అతి చిన్న వయస్సులోనే పొంది ఆయన శిష్యరికంలో యోగ- వేదాంతాలను అధ్యయనం చేసిన వ్యక్తి శ్రీ జి.యస్.యన్. యోగ-వేదాంతాలతో పాటు, ఆసనాలు, ప్రాణాయాన, మౌన, ధ్యానాలను నిత్యకృత్యంగా నియమబద్ధంగా ఆచరించే స్తోత్రీయ బ్రాహ్మణుడు శ్రీ జి.యస్.యన్. అంతేకాదు, పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ భగవద్గీత తరగతులు నిర్వహించిన అధ్యాపకుడుగా, భగవద్గీతను, శ్రీకృష్ణుడిని ఆరాధించే గొప్ప- వైష్ణవ భక్తుడుగా అలాగే, నిప్పులు కడిగే వైదిక బ్రాహ్మణులంటారే- అదిగో- అలాంటి కోవకు చెందిన పండిత స్తోత్రీయ కుటుంబీకుడు శ్రీ గుమ్మలూరి సత్యనారాయణ మూర్తి.

అలాంటి వ్యక్తి 1950వ దశకం వరకూ మెహెర్‌బాబాను అవతారునిగా గుర్తించలేదని, ఆయన్ని ఒక మహానుభావునిగా మాత్రం నమ్మానంటూ, 1955లో మెహెరాబాద్‌లో అవతారుని దివ్య దర్శనంతో- ఆయన స్పర్శతో తనకు తెలీకుండానే మెహెర్‌బాబాను ఈ కలియుగావతారునిగా అంగీకరించడమే కాదు- తాను సంపూర్ణంగా ఆయనకు అంకితమయ్యానని ఆయన అన్నారు.

**ఆ మహనీయుడు నేడు భౌతికంగా మన మధ్యన లేరు. తన ప్రసంగాలకు "ఫుల్‌స్టాప్" పెట్టారు. కాగా, శ్రీ జి. యస్. యన్. మూర్తి గారిని మెహెర్‌బాబా పత్రిక ప్రతినిధి ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో, మెహెర్‌బాబాతో వారి పరిచయం, తదితర వివరాలు అడిగి తెలుసుకుని వాటిని క్లుప్తంగా 2003 సెప్టెంబరు మెహెర్‌బాబా మాస పత్రికలో ప్రచురించడమైంది. నేడు తిరిగి ఆ ప్రత్యేక వ్యాసాన్ని, శ్రీ జి.యస్.యన్.గారిని స్మరించుకుని, నివాళులు అర్పించేలా తిరిగి ప్రచురిస్తున్నాం. ఆనాడు వారు చెప్పిన మాటలు, వారి మాటల్లోనే ఇలా ఉన్నాయి.**

**దయచేసి పరిశీలించండి. స్పందించగలరు.**

❀ ❀ ❀

**"నేను** నిత్య భగవద్గీతా పారాయణుడ్ని. శ్రీకృష్ణుడిని భగవంతునిగా గట్టిగా నమ్మినవాణ్ని. అలాగే శివానంద సరస్వతి, రిషీకేష్‌కి శిష్యుణ్ని. ఆయన ఆదేశాల మేరకు నేను నా ఆధ్యాత్మిక జీవితాన్ని గడుపుతున్నవాడ్ని.

అలా ఉండగా, 1939లో తొలిసారిగా మెహెర్‌బాబా పేరు, నేను గాంధీజీ ద్వారా విన్నాను. ఆ రోజుల్లో నేను వార్ధాలో– గాంధీజీ సేవాశ్రమంలో ఉన్నాను. గాంధీజీ 1931లో తాను ఓడ ప్రయాణంలో ఉండగా, అదే ఓడలో మెహెర్‌బాబా కూడా ప్రయాణిస్తుండడంతో ఆయన బాబాను కలిశారు. ఈ విషయం గురించి బాబా ప్రేమికులందరికీ విశదంగా తెలుసు. అయితే, మెహెర్‌బాబా మౌనం పట్ల ఆకర్షితుడైన గాంధీజీ ప్రతి సోమవారం మౌనంగా ఉండేవారు. అలా, నేను గాంధీజీ సేవాశ్రమంలో ఉంటున్న రోజుల్లో ఒక సోమవారంనాడు గాంధీజీ మౌనంగా ఉండడం, అందుకు కారణం ఏమిటని విచారిస్తే, ఇదిగో మెహెర్‌బాబా మౌనం పట్ల ప్రభావితుడైన గాంధీజీ, వారంలో ఒక రోజు– సోమవారం నాడు మౌనం పాటిస్తున్నారని తెలుసుకున్నాను.

ఆ రకంగా, నేను 1939 ప్రాంతంలో, 'మెహెర్‌బాబా' పేరు ప్రప్రథమంగా నా చెవులను తాకింది. ఆ తదుపరి నా మనస్సులో ఆ పేరు చెరగని ముద్రగా నిలిచిందనీ చెప్పొచ్చు.

ఆ తర్వాత చాలా కాలానికి మెహెర్‌బాబా పేరు– 1953లో నా చెవిన పడింది. ఆ సందర్భం ఏమంటే, రిషీకేష్‌లో ఏర్పాటు చేసిన **World Parliament of Religions** మహాసభలు మూడ్రోజులు జరుగుతున్నాయి. ఈ మూడ్రోజుల సభల్లో ఒక రోజున నా ఉపన్యాసం కూడా ఇచ్చే అవకాశం కల్పిస్తూ స్వామి పరమానంద నుంచి నాకు ఆహ్వానం వచ్చింది. సభలో పాల్గొనేందుకు నేను వెళ్ళాను. ఈ ప్రపంచ మహాసభలకు దేశ, విదేశాల నుండి ఎందరో పెద్దలు, తాత్త్వికులు విచ్చేసారు. అయితే సభలు ప్రారంభించాకనుకుంటాను, ఒక విదేశీయునిలాంటి పర్సనాలిటీతో, తెల్లగా ఎత్తుగా ఉన్న వ్యక్తి ఒకతను కరపత్రాలను ఈ సభలకు హాజరయ్యేందుకు వచ్చిన వారందరికీ పంచిపెడుతున్నాడు. ఆ కరపత్రాలు నేనూ ఒకటి అందుకున్నాను.

**All these conferences would Murder true spirituality**

**- Meher Baba**

**"నిజమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఇలాంటి సమావేశాలు నాశనం చేస్తాయి" –మెహెర్‌బాబా** అన్నది ఆ కరపత్రంలోని సారాంశం. ఆ వ్యక్తిని ఏమిటిది? అని ప్రశ్నించాను. నేను, కేవలం మెహెర్‌బాబా ఆజ్ఞానుసారం ఈ కరపత్రాల పంపిణీ చేస్తున్నాను – మరొకటి తనకి తెలియదని చెప్పాడు. ఆ వ్యక్తి ఎవరని విచారిస్తే– ఆ దరిమిలా డెహ్రాడూన్‌కు చెందిన కిషన్‌సింగ్ అని తెలిసింది. మెహెర్‌బాబా – డెహ్రాడూన్‌లో ఉన్నారని అతను చెప్పాడు. అయితే, మెహెర్‌బాబా దర్శనం ఇప్పించగలవా? అని నేను అడిగాను.





మెహెర్‌బాబా దర్శనం ఇప్పించగలనని నేను వాగ్దానం చేయలేను. ఆయన ఒక ప్రత్యేక అవతార పురుషుడు. మీ ప్రయత్నం మీరు చేయండని– కిషన్‌సింగ్ సమాధానమిచ్చాడు. ఆయన పూర్తి పేరేంటి? అని తిరిగి అడిగాను. యమ్.యస్.ఇరానీ అని జవాబిచ్చాడు. ఆయన అవతారుడు ఎలా అవుతాడు– అని నా సందేహం మళ్ళీ వెలిబుచ్చాను. స్వామి శుద్ధానంద భారతికి డెహ్రాడూన్‌లో మెహెర్‌బాబాను కలిసేందుకు అప్పాయింట్‌మెంట్ ఇచ్చారు. మీరూ ప్రయత్నించండని ఆయన నాతో అన్నాడు. అయితే, నేను డెహ్రాడూన్ వెళ్ళాను. మెహెర్‌బాబాని దర్శించుకోవాలని నేనెంతో ఆతృతగా ఉన్నాను. ఎంతో ఉత్సాహంగా ఉన్నాను. ఏ కారణమో తెలియదు కానీ, నాకు మెహెర్‌బాబా దర్శన భాగ్యం కలగలేదు. నేనెంతో దూరం (ఖరగ్‌పూర్) నుంచి వచ్చాను. ఇదేంటి? దర్శనం ఇప్పించలేరా? అని కిషన్‌సింగ్‌తో అన్నాను. నా వల్ల సాధ్యంకాదు– మెహెర్‌బాబా ఆదేశాలు విధేయతతో ఆచరించడం మినహా మేం ఏమీ చేయలేం! అని కిషన్ సమాధానమిచ్చాడు. నేనంతటితో ఆగక, ఆయన్ని అవతారుడు– అవతార పురుషుడని మీరందరూ కీర్తిస్తున్నారు. నేనైతే శ్రీకృష్ణుడు, శ్రీరాముడులను అవతార పురుషులుగా గుర్తించగలను– కానీ ఈయన్ని అవతారుడని ఎలా నమ్మగలం అని ప్రశ్నించాను. అయ్యా, 'నేను డిఫెన్స్ డిపార్ట్‌మెంట్‌లో అక్కౌంటెంట్‌ని. ఆధ్యాత్మిక విషయాలపై నాకు గట్టి అవగాహన లేని మాట నిజం. అయితే, నేనొక పుస్తకం ఇస్తాను. దాన్ని చదివితే, మీకు కొంత బోధపడగలదని– 'అవతార్' అని పేరు గల ఒక చిన్న పుస్తకం నాకిచ్చాడాయన. ఆ పుస్తకం ఆసాంతం చదివాను. ఆ పుస్తకంలో మెహెర్‌బాబా జీవిత చరిత్రలాంటిది ఏమీ లేదు. ఆయన ఆధ్యాత్మికత గురించి, బోధనలు –సందేశాలు వున్నాయి. ఈ చిన్ని పుస్తకంలో మెహెర్‌బాబా గురించి చాలా విషయాలు నాకు తెలిశాయనిపించింది. పాశ్చాత్యులు కూడా చాలా మంది మెహెర్‌బాబా బోధనలు పట్ల ఆకర్షితులయ్యారని తెలిసింది. వారెలా ఆకర్షితులయ్యారో కూడా ఈ చిన్న పుస్తకం చదివాక– అందుకు కారణం ఏమిటో నాకర్థమయింది. "నేను బోధించుటకు రాలేదు. జాగృతం చేయడానికి మాత్రమే వచ్చాను", "నాకు మతమంటూ ఏమీ లేదు. అన్ని మతాలు నాకు చెందినవే వంటి బాబా బోధనలు" నన్ను ఆలోచింపజేశాయి. ఆ తర్వాత, ఇక దర్శనం కష్టమని తెలుసుకుని, నేను కలకత్తాకు తిరుగు ప్రయాణమయ్యాను.

కొన్నాళ్ళకు డా॥ సి.డి.దేశ్‌ముఖ్ నుంచి నాకు ఒక ఉత్తరం వచ్చింది. నేనప్పుడు ఖరగ్‌పూర్‌లోఉంటున్నాను. ఆయన కలకత్తా వస్తున్నట్లు, రైల్వే స్టేషన్‌లో ఆయన్ని కల్సుకోమని నాకు లేఖ వ్రాశారు. సి.డి.దేశ్‌ముఖ్ గొప్ప పండితుడు. నేను అలాగే ఆయన్ని కలుసుకున్నాను. ఆ తర్వాత మాటల్లో మెహెరాబాద్‌లో మెహెర్‌బాబా సహవాస్ నవంబర్ 1955లో ఏర్పాటు చేశారు. ఆ సహవాస్‌కు తప్పక హాజరు కావల్సిందిగా నన్ను సి.డి.దేశ్‌ముఖ్ ఆహ్వానించాడు. నాకు సి.డి.దేశ్‌ముఖ్ అంటే, ఒక గొప్ప ప్రొఫెసర్‌గా – ఆయన పట్ల నాకెంతో గౌరవం ఉంది. అంతే కాకుండా, మెహెర్‌బాబా పేరు తిరిగి ఆయన

నోట వెంబడి వినడానికి నాకెంతో ఆశ్చర్యం– ఆనందం రెండూ కల్గాయి. ఒక్క క్షణం అవాక్కయ్యాను కూడా. మెహెర్‌బాబా గురించి అనేక విషయాలు డా॥ సి.డి.దేశ్‌ముఖ్ చెప్పారు. ఆయన ఎన్ని చెప్పినా, అవతారునిగా, మెహెర్‌బాబాను అంగీకరించడంలో మాత్రం నా మనస్సు ముందుకు సాగలేదు. ఇందుకు కారణం మరేమీ లేదు. నేనొక స్తోత్రీయ వైదిక బ్రాహ్మణుడను కావడమేననుకుంటా. గొప్ప పండిత వంశం మాది. నాకు దశావతారాలలో అపారమైన నమ్మకం ఉంది. కానీ, ఈ అవతార పురుషుడిపై మాత్రం అపనమ్మకమే అధికంగా వుందని నా మనస్సు చెప్పింది. ఆ తర్వాత, ఒక **World Philosphers Conference** హాజరవడానికై నాగపూర్‌కు డా॥ సి.డి.ఇంటికి వెళ్ళవల్సి వచ్చింది. డా॥ దేశ్‌ముఖ్ బాబా గురించి అనేక విషయాలు చెప్పాడు. మెహెర్‌బాబాతో అతని, ఆయన భార్య తాలూకు అనుభవాలు– అనుభూతులు అనేకం వర్ణించారు. ఆ తదుపరి తిరిగి వచ్చేశాను. తిరిగి వచ్చాక ప్రస్తుతం విజయవాడలో ఉంటున్న శ్రీ ఎ.వి.రాఘవులు వచ్చి మెహెరాబాద్‌లో మెహెర్‌బాబా సహవాస్ జరుగుతోంది. ఆంధ్రా గ్రూప్‌లో పాల్గొనేలా – తమతో రమ్మని నన్ను ఆహ్వానించాడు– అదేంటబ్బా ఆంధ్రా గ్రూప్, మహారాష్ట్ర గ్రూపు అంటాడని మనస్సులో అనుకుంటూ, ఆయన ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించాను. ఆయన వెళ్ళిపోయాడు. ఆ తర్వాత మరో మెహెర్‌బాబా ప్రేమికుడు కలకత్తాలో ఉంటున్న శ్రీ రంగారావు, శాంతి ఘోష్‌లు వచ్చారు. వారు ఖరగ్‌పూర్‌లో ఒక మెహెర్‌బాబా సమావేశం ఏర్పాటు చేశామని ఆ సమావేశానికి అధ్యక్షత వహించమని నన్ను కోరారు.

కానీ, అందుకు నేను అంగీకరించలేదు. ఎందువల్లనంటే– అప్పటికింకా నాకు అవతారుని పట్ల– నాకెలాంటి నమ్మకం లేదు. ఆయన గురించి నాకంతగా తెలిసిందీ ఏమీ లేదు. అలాంటప్పుడు నేనెందుకు హాజరవ్వాలి. ఆ సభకు అధ్యక్షత వహిస్తే– నేను తగిన న్యాయం చేయలేనని వారిని సమాధానపరిచాను. స్థానిక ఎమ్మెల్యే గారిని ఆ సమావేశానికి ఆహ్వానించారు. ఎమ్మెల్యే గారి పిల్లలకు ఆ సమయంలో నేను ట్యూషన్లు చెప్తున్నాను. ఈ విషయమై ఆయన నాతో మాట్లాడుతూ, అవతార్ మెహెర్‌బాబా గురించి మాట్లాడేందుకు గాను కొంత సమాచారం సేకరించమని నాకు పురమాయించాడు. ఎమ్మెల్యే గారు కూడా పంచ సద్గురువులలో ఒకరైన తాజుద్దీన్ బాబాకు శిష్యుడని తెలిసింది. అలా ఎమ్మెల్యే గారి కోసం ఏదో కొంత సమాచారం – తిరిగి రంగారావు తదితరులని అడిగి ఆయనకందించాను. ఇదిలాఉంటే సరిగ్గా సహవాస్‌కి ముందు రోజు ఎమ్మెల్యే గారు నన్ను పిలిచి, అప్పటి కేంద్ర మంత్రి శ్రీ బి.సి. రాయ్ నన్ను అర్జంటుగా ఢిల్లీకి రమ్మనమని కబురు పంపారు. నేను తప్పక ఆయన్ని కలవాలి. నేను మెహెర్‌బాబా సమావేశానికి హాజరుకాలేకపోతున్నాను. కాబట్టి, నీవే నా స్థానంలో ఉండి– ఆ కార్యక్రమాన్ని నడిపించాలని కోరారు. నేను ఆయన మాట కాదనలేకపోయాను. మా ఇద్దరి మధ్య– ఒక ఆత్మీయ బంధం ఉంది. దాంతో ఎమ్మెల్యే గారి మాట కాదనలేక– సరేనని ఒప్పుకుని– సమావేశానికి హాజరయ్యాను.





ఈ విషయం శ్రీ ఎ.వి.రాఘవులు చెవిన పడి, ఆయన నాతో ఛలోక్తిగా– అంతే– మెహెర్‌బాబా ఆ మాదిరిగా తన పని చేయించుకుంటాడు అన్నారు. నేనేమి మాట్లాడాలి! నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు చెప్పాను. కానీ వేదికపై ఏం మాట్లాడాలో కదా అని సమావేశంలో ఇతరులు మాట్లాడుతూ ఉండగా ఒక్క క్షణం కళ్ళు మూసుకున్నాను. నిత్య గీతాపారాయుడ్ని కదా! భగవానుడు శ్రీ కృష్ణుడు గీతలో చెప్పిన 'మౌనభాషణ' గురించి శ్లోకం మూసివున్న నా కళ్ళలో కన్పించింది. అంతే, ఆ శ్లోకాన్ని సోదాహరణంగా చెప్తూ– మౌన విశిష్టత వర్ణించాను. ఆహుతులు చాలా మంది చాలా బాగా వర్ణించానని నన్ను చుట్టుముట్టారు. సభానంతరం మెహెర్‌బాబా గురించి రానున్న రోజుల్లో మరింతగా చెప్పాలని కోరారు. నేనాయన్ని అంగీకరించితే కదా! అనుకుంటూ – నవ్వుతూ సెలవ్ తీసుకున్నాను.

1955 సంవత్సరం మెహెరాబాద్‌లో సహవాస్ కార్యక్రమం గురించి సర్క్యులర్ విడుదల చేశారు. ఆ సర్క్యులర్ కాపీ నాకూ అందింది. ఏడు రోజుల సహవాస్ కార్యక్రమమది. నేను ఒక రోజు సహవాస్‌కు హాజరవ్వాలని నిర్ణయించుకున్నాను. డా॥ సి.డి.దేశ్‌ముఖ్ అభిమానిగా, ఆయన ఉండే మహారాష్ట్ర బృందంలో ఉండాలని అనుకున్నాను. మెహెర్‌బాబా పట్ల గౌరవాభిమానాల కంటే కూడా డా॥ సి.డి.పట్ల గల గౌరవం వల్ల మెహెరాబాద్ వెళ్ళాలని అనుకున్నాను. అహ్మద్‌నగర్‌లో డా॥ సి.డి. నన్ను ఆదీ.కె.ఇరానీకి పరిచయం చేశాడు. ఆనాడు 'ఆది' చెప్పిన మాటలు మెహెర్‌బాబా మెహెరాజాద్‌లో ఉంటారని, మెహెరాబాద్‌లో దర్శనం ఇస్తారని, ఆదీ ఉంటున్న ప్రాంతాన్ని మెహెర్ నజర్, ఇలా అంతా తికమకగా ఉందని మనస్సులోనే అనుకున్నాను. అంతేకాదు, మెహెర్‌బాబా మౌనంలో ఉంటాడు. ఆయనేం మాట్లాడతాడు. ఆలకించడానికంటూ ఏమీ ఉండదు. కేవలం ఆయన్ని దర్శించుకుని, మర్నాడు తిరుగు ప్రయాణమవ్వొచ్చని అనుకున్నాను.

ఆ మర్నాడు మెహెరాబాద్ వెళ్ళాం. అక్కడ పెద్ద క్యూలున్నాయి. అదంతా– మనం ప్రస్తుతం ధుని వెలిగించే ప్రాంతం. బాబా ప్రేమికులు బారులు తీరి ఉన్నారు. సరిగ్గా ఏడు గంటలకు ఆకు పచ్చని కారు ఒకటి అక్కడకొచ్చింది. ధుని వెలిగించే ప్రాంతంలో ఆ కారు ఆగింది. అదిగో– అతనే ఏరుచ్ అని ఒక వ్యక్తిని చూపించి చెప్పారు. మెహెర్‌బాబా సంజ్ఞలను అందరికి తెలియజెప్పే వ్యక్తి ఆయన అని పరిచయం చేశారు. ఏరుచ్ కారు దిగి, తలుపు తెరవగానే మెహెర్‌బాబా కారు దిగారు. బాబా దర్శనం కోసం నిలబడిన ప్రాంతంలోనే పూలు అమ్మేవాళ్లు దండిగా ఉన్నారు. అందరూ ప్రేమికులు చాలామంది తలా ఒక దండ కొన్నారు. నేనైతే అన్యమనస్కంగా ఉన్నానేమో– పూలదండలక్కరలేదని సర్ది చెప్పుకున్నాను. మా క్యూలోనే నిల్చున్న డా॥ కనకదండి సూర్యనారాయణ పూలదండ కొంటూ నా కోసం కూడా 'కావాలా'? అని అడిగితే, వద్దని వారించాను.

అందరూ బాబాకు దండలు అందిస్తున్నారు. బాబా ఆ పూల దండలు మెడలో వేయించుకోవడం లేదు. తన కుడిచేతిని ముందుకు చాపితే, ప్రేమికులు ప్రేమగా పూల

హారాన్ని ఆయన చేతికి వేసి ముద్దాడుతున్నారు. బాబా ప్రేమగా ప్రతి ప్రేమికుడ్ని మౌనంలోనే సంజ్ఞలతో పలకరిస్తున్నారు. ఆ పలకరింపులు, ఆ దివ్యమంగళ స్వరూపం చూస్తున్న నాకు నా మనస్సును ఎవరో దోచుకుంటున్నట్లయింది. ఒక్కొక్కరి దగ్గర చాలా ఎక్కువ సమయమే గడుపుతున్నారు. అప్పుడనిపించింది. నేనూ ఒక పూలదండ కొంటే బాగుండుననిపించింది. దగ్గర్లోనే చెట్టు క్రింద పూలమ్మే వాళ్ళున్నారు. నా ముందు ఇంకా సుమారు 20–25 మంది దాకా క్యూలో ఉన్నారు. వాళ్ళందర్నీ బాబా పలకరించి నా దగ్గరకి వచ్చే లోపల– నేనూ ఒక పూలదండ కొని, తిరిగి క్యూలో నా స్థానంలో నిలుచుకోగలనా అని, నా మనస్సు పరి పరి విధాల పరిగిడుతోంది. అనేక ఆలోచనలు నన్ను చుట్టుముట్టాయి. అన్ని ఆలోచనల సారం ఒక్కటే. ఎలాగైనా సరే త్వరగా వెళ్ళి బాబా నేను నిల్చున్న చోటకి వచ్చేలోగా ఒక పూలదండ తీసుకుని బాబాకు నేనూ అందించాలన్నదొక్కటే నా ఆలోచన. పూలదండ కొనవల్సినప్పుడు లోభించానా? అవసరం లేదని ఎందుకనుకున్నానా? అనే ఆలోచనలతో సతమతమైపోతున్నాను. ఏమైనా సరే, మెహెర్‌బాబా నేను నిల్చున్నచోటకి వచ్చేలోగా నేను తప్పక పూలదండ ఒకటి కొని, నా స్థానంలోకి రాగలనన్న ధీమాతో ఏది ఏమైనా సరేనన్నట్లు పూలదండల కొట్లకేసి ఒక ఉదుటున వెళ్ళాలని వెనుదిరిగాను. అడుగు ముందుకేయబోయాను. ఎవరో భుజంపై చేయి వేసినట్లైంది. తిరిగి చూసేసరికి అవతారుని హస్తం నా భుజాలపై ఉందని తెలుసుకున్నాను. ఆయన నా కేసి చూస్తున్నారు. నేను నిశ్చేష్టుడనయ్యాను. అవాక్కయ్యాను. ఒక్క పూల దండనైనా తేకుండా వచ్చానని తిరిగి మనస్సులో బాధపడుతున్నాను. ఆ క్షణంలో నేను సనాతుడను. నాకన్నీ తెలుసు. నిజం చెప్పు– **"అటు – ఇటు దిక్కులెందుకు చూస్తున్నావు. సాక్షాత్తూ– భగవంతుడే నీ దగ్గరకి వస్తుంటే?"** అని బాబా సంజ్ఞలతో అన్నారు. బాబా సంజ్ఞలు అర్థమయ్యేలాగా ఏరుచ్ తిరిగి నాతో చెప్పాడు. డా॥ దేశ్‌ముఖ్ ఏదో ఒక సమాధానం చెప్పమన్నట్లు నాకేసి చూస్తున్నాడు. మరేం లేదు బాబా– "పూలదండ ఒకటి నీ కోసం కొందామని" – భయం భయంగా ధైర్యం తెచ్చుకుని పైకి అన్నాను.

నా నోట మాట పెగల్లేదు. అంతటితో ఆయన నన్ను మరేమీ వదల్లేదు. **"తిరిగి తీవ్ర స్వరంతో క్యూలో వచ్చే ముందర అందరిలాగా పూలదండ కొని, ఎందుకు రాలేదు?"** అని గట్టిగానే ప్రశ్నించారు. బాబా నాకు చాలా సన్నిహితంగా చాలా దగ్గరగా ఉన్నారు. నాకేమీ పాలుపోలేదు. ఏం చెప్పాలో కూడా చేతకావడంలేదు. నా దగ్గర సరైన జవాబు లేదు. ఒక ప్రత్యేక కంటక స్థితిలో ఉన్నాననిపించింది. బాగా దెబ్బతిన్నాను. ఆయనకి వ్యతిరేకంగా నా ఆలోచనలు ఉన్నాయని, ఆయనతో నేరుగా ఎలా చెప్పగలను. ఏమైనా మౌనంగా– మూగవానిలాగా ఉండిపోయాను. అయితే ఒక్కటే మనస్సులో అనుకున్నాను. అయ్యా! నీవు నిజంగా భగవంతుడివైతే, ఇంతటితో నన్ను వదిలి మరెలాంటి ప్రశ్నలు వేయకుండా ముందుకెళ్ళాలి అని లోలోపల నమస్కరించుకున్నాను. ఆ మరుక్షణంలోనే, **'సరే నిన్ను**





**క్షమించాను ఏమీ బాధపడకు' అని చెప్పి ముందుకు సాగారు. అంతేకాదు కొన్నిక్షణాలు ఆగి తన చేతికున్న పూలదండలను చూపిస్తూ, ఈ పూలు వాడి పోవల్సిందే. ఇప్పుడే కాకున్నా– ఇంకొద్ది సేపటికైనా ఈ పూలు వాడి – రాలిపోతాయి. కానీ, నీవు నా శాశ్వత పూలదండగా ఉండాలి అని అన్నారు."**

**"(Look to these garlends. These flowers will fade away. They are bound to be destroyed sooner or later. But I want you to be My living Garlend)"**అని బాబా అన్నారు. బాబా ఏమన్నారో – నాకేమీ అర్థంకాలేదు. **Living Garlend** అంటే బోధపడలేదు. తేరిపార బాబాకేసి చూస్తున్నాను.

ఏమిటి– ఈ పూలదండల పట్ల ఆయనకేమీ ఇష్టం లేదట. నిజమైన **Living Garlend** అంటేనే మక్కువంటాడు. అదేంటి? ఏమిటి? నాకేమీ అర్థం కావడంలేదని నాలో నేను మనస్సులో అనుకున్నాను. **అంతే, అవతారునికి అవగతంకాని విషయాలేమి ఉంటాయి. "బాబా నా రెండు చేతులు దగ్గరగా పట్టుకున్నారు. తన మెడ చుట్టూతా దండ మాదిరిగా గట్టిగా కొన్ని క్షణాలు ఉంచారు. ఆ తర్వాత బాబా నా కేసి చూపిస్తూ ఇదే నిజమైన Living Garlend అని సూచించారు.** ఒహెూ – ఆయన సమక్షంలో జరిగిన– ఈ అరుదైన – అనుకోని సంఘటనతో– నా మనస్సు దూది పింజలా మారింది. ఆ మహనీయుని గొప్పదనం ముందు నేనొక చిన్నవాడ్ని అయ్యాను. **బాబా తన సందేశం కొనసాగిస్తూ, నా చెంపపై సుతారంగా తన మునివేళ్ళతో తాకుతూ This is the living gardend. But I want you to become a real living garlend అన్నారు. ఇంకా నాకేమీ అర్థంకానట్లు చూస్తుంటే నాకంతా తెలుసు. నన్ను ప్రేమించు. నేను నీకు సహాయం చేస్తాను అన్నారు.**

**(I know everything. Love me and I will help you). ఆ తర్వాత బాబా నా దగ్గర్నుంచి చక చకా ముందుకు సాగారు.** పద– పద – సహవాస్ కార్యక్రమానికి హాజరవుదాం అని డా॥ దేశ్‌ముఖ్ అన్నారు. నేను అనుకున్నాను కదా– దర్శనం అయితే అయిపోయింది. కాబట్టి, స్వస్థలం కలకత్తా తిరిగి వెళ్దామని అనుకున్నాను. కానీ డా॥ సి.డి. అందుకు ఒప్పుకోలేదు. ఆనాటి సహవాస్ కార్యక్రమాలన్నీ పూర్తయ్యేదాకా డా.సి.డితో కలిసి హాజరయ్యాను. క్రమేణా అవతారునికి అంకితమయ్యాను. సంపూర్ణంగా బాబా ప్రేమికుడనయ్యానని, తన మాటలు ముగించారు. సుమారు అర్ధ శతాబ్దం పాటు అవతారునితో తనకు గల సాన్నిహిత్యాన్ని, ఆనాటి మధురానుభూతులు ఆయన వివరిస్తుంటే, బాబా ప్రేమికులు ఎందరో ఆనందడోలికలలో ఆనందం అనుభవించారు.

నేడు జియస్‌యన్ భౌతికంగా మన మధ్యన లేకున్నా మెహెర్‌బాబా గురించి ఆయన చెప్పిన అనేక సంగతులు అజరామరం.

మెహెర్‌బాబా పత్రిక పాఠకులందరి పక్షాన ఘన నివాళులు అర్పించుదాం. ❀



# లేఖార్తి

**దశిక నిర్మలాదేవి**

(అమెరికా నుండి...)

ప్రభూ! ప్రభూ! ప్రభూ!
ప్రియతమా - మెహెర్ ప్రభూ
ఆది సచేతనా - నిత్య నూతనా
దివ్య ప్రేమ మహాదేవా!
ఎక్కడి భారత మెహెరాబాదు?!
ఎక్కడి ఆంధ్రా హైదరాబాదు - ఎక్కడి నేను
ఇపుడిక్కడ! ఇలా !!
భరత ఖండం నుండి,
సప్త సముద్రాల కావలి ఒడ్డున - అమెరికాలో.
మిర్టిల్ బీచ్ పక్కని హోటల్లో
ఇరువది రెండొక్క అంతస్తున్న 'స్వీట్' కానిన
బాల్కనీ లోంచి కనిపించే అనంత సాగరం -
సుదీర్ఘ ఇసుకతీరం - అర్ధరాత్రి చీకటి నీటి అలలపై
ఎపుడో ఏదో ఎక్కడో తప్ప దాదాపు పూర్తి నిశ్శబ్దం!

ఈ విచిత్ర గాంభీర్యం - మౌన ప్రకృతి నిన్ను జ్ఞప్తికి తెస్తూంటే - నీవే అన్పిస్తూంటే
ఈ అనంత అవిశ్రాంత మహార్ణవం, నీ మెహెరు నిండిన
ప్రేమామృత జలధిని తలపిస్తూంటే -
(అవును తండ్రీ! మెహెర్ అంటే అర్థం కరుణే కదూ!)
ప్రాక్పశ్చిమముల భేద రహితుడవుగాన

ఈ జీవుల లాలసల కష్టాల కదలి దాటించ ఏతెంచి -
ప్రేమతత్వపు ముక్తి మార్గము భోదించి చూపించ
నీవు కూర్చిన నీ ధ్యాన కుటీర ప్రాంగణ
సందర్శనానుభూతి పరిమళ స్పర్శ మనసంతా తుడుము తూంటే -
ఈ మూఢ మడుగుల మనసుల్లోని బాధామయ సుడిగుండాలను
నిర్మూలించుటకై నీవు నడయాడిన ఎడల నన్నిటినీ చూచి నందునేమో!
నీ వాడిన సామాగ్రిని, నీ విడిచిన వస్తు జ్ఞాపకములను,
ప్రత్యక్షముగ వీక్షించి నందునేమో!
నీ సర్వ వ్యాపక నిదర్శనముల వల్ల నేమో!





నీ మౌన సంభాషణల ప్రభావాల మహిమ వల్లనేమో!
తత్సంబంధ తాదాత్మ్యగాఢత
నన్నా వరిస్తున్నట్లూ -ఆవహిస్తున్నట్లూ - నన్నెకడికో....
నీది మాత్రమే అయిన మరేదో లోకానికి
తీసుకువెడ్తున్నట్లూ -
నా చుట్టూ ఉన్న నిజ విషయాలన్నీ అవాస్తవికమై నట్లూ - ఏదోఅయిపోతూన్నట్లూ -
ఏదోలాంటి కోమాలాంటి స్థితిలోకో వెల్తూన్నట్లూ -
శరీర మనములు అచేతనమైనట్లూ - అంతా స్తబ్ధమైనట్లూ - అంతలోనే
ఏదో మత్తుగా - గమ్మతుగా - మనసు చిత్తైనట్లూ - ఇన్నాళ్ళూ
ఆత్మ గుండెల్లో ఘనీభవించి బరువెక్కిన అసంతృప్తి లాంటో, ఆశాంతి లాంటో,
అసౌకర్యం లాంటో, బాధ లాంటో, దు:ఖం లాంటో దిగులు లాంటో,
మరో లాంటో,
వర్ణనాతీత సందిగ్ధ భావమేదో
కరిగి - తరిగి నీరై పోతూన్నట్లూ - అది కన్నీరై వర్షిస్తున్నట్లూ -
ఆ జలం సుజలమైనట్లూ - నిర్మలమైనట్లూ -
నీ ప్రేమ ధారా ప్రవాహమైనట్లూ - నన్నంతా తడుపుతున్నట్లూ -
ముంచెత్తుతున్నట్లూ -ఏదో ఆనందం కమ్మినట్లూ -
ఏ బాధా లేనట్లూ -ఏదో సంతృప్తి నిండినట్లూ -
ఇంకేదీ వద్దన్నట్లూ - భారం తగ్గినట్లూ -
తేలికైనట్లూ -తేలిపోతున్నట్లూ -
నీవు పిలుస్తున్నట్లూ -నన్ను నీలో కలుపుకుంటున్నట్లూ -
ప్రియతమా! ప్రభూ! అంటూ నేనరుస్తున్నట్లూ -
నిన్ను పిలుస్తున్నట్లూ -
నా పిలుపు నాకే వినిపించనట్లూ - నీకు వినిపిస్తుందో లేదో తెలీనట్లూ -
నేను నీలో లీనమైనట్లూ - నీవే నేనైనట్లూ - వేరేగా లేనట్లూ -
అద్వేతమన్నట్లూ -విశిష్టాద్వేత్తమన్నట్లూ -
ఇంతకూ ప్రభూ! నేనేమౌతున్నట్టూ ?!
నాకేమైనట్టు స్వామి?!
మనం - నేను - నీవు - నీవు - నేను - ఉన్నట్లా? లేనట్లా?!
ఏమో ఈ లౌకికత, ఏమో ఈ అలౌకికత!
సర్వం సర్వం నీ మాయ! ప్రియతమా! ఇక సెలవు!
క్షణకాలానికి మాత్రమే సుమా
ఎందుకంటే, నేనొక నీ నిరంతర దర్శన దాహార్తిని!
సదా నీ నిరీక్షణాంతరంగ నిర్మల జీవికను!!

# మెహెర్‌బాబా చెప్పిన కథ

**(మల్లాది కృష్ణానంద్)**




ఇది మెహెర్‌బాబా స్వయంగా చెప్పిన కథాంశం.

ఈ అంశాన్ని **That is How it was** అనే గ్రంథంలోని పేజి 289-295 నుండి సేకరించి స్వేచ్ఛానువాదం చేయడమైంది. **మెహెర్‌బాబా పాఠకులకు ప్రత్యేకం..**

**కథాంశంలోకి వెడదాం...**

ఆ రోజుల్లో ఒక వజ్రాల వ్యాపారి వుండేవాడు. ఆ పట్టణంలో బాగా పేరు ప్రఖ్యాతులున్నవాడతను. అనేక పట్టణాల్లో, పలు విదేశాల్లో కూడా బాగా వ్యాపారం చేసిన అనుభవం అతనికి వుంది. ఐతే, అతను చాలా నిరాడంబరంగా వుండేవాడు. పేరు ప్రఖ్యాతుల కోసం, ఆడంబరాల కోసం వెంపర్లాడే వాడు కాదు. ఒక సామాన్య వ్యాపారి మాదిరి ఎంత దూరమైనా కాలి నడకనే వెళ్ళేవాడు. ఆ రోజుల్లో ధనికులైన వ్యాపారులు ఒంటెల మీద ప్రయాణించేవారు. వారిలా వెడితే దారి దోపిడీదారుల్ని ఆకర్షించినట్లేనని వ్యాపారి భావించేవాడు. అంత నిరాడంబరంగా వుంటున్నా, ఈ వ్యాపారికి నాటి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులున్నాయి. ఎందువల్లనంటే, అతను ఎంత నిజాయితీగా వుండేవాడో, అతను చేసే వజ్రాల వ్యాపారంలో కూడా అంతే నిజాయితీతో, స్వచ్ఛంగా, మోసం ఎరుగని వ్యాపారం చేసేవాడతను.

ఈ వ్యాపారిని చాలా కాలంగా గమనిస్తున్న స్థానిక దొంగ ఒకడు ఈతడిని ఎలాగైనా లోబరుచుకుని, ఇతని దగ్గరున్న వజ్రాలను దొంగిలించాలన్న దుష్టబుద్ధితో వ్యాపారి ఏదో ఊరికి ప్రయాణమయినప్పుడు వూరి పొలిమేరలలో కాపు కాసి ఆతడిని అనుసరిస్తాడు. వ్యాపారిని చూడగానే, నవ్వుతూ.. మీరు ఎక్కడికో ప్రయాణమయినట్లున్నారే? అని ప్రేమగా వాకబు చేసాడు.

అవును ఫలానా..ఫలానా వూరికి బయలుదేరానని వ్యాపారి చెప్పాడు.

ఓ అలాగా.. నేనూ అదే వూరికి బయల్దేరాను. మనం ఇద్దరం కలిసి ఈ ప్రయాణం చేస్తే బాగుంటుందని, మీకేమైనా అభ్యంతరమా అని దొంగ అడిగాడు.

వ్యాపారికి ఆతనెవరో తెలియదు.

రెండు - ఆతనికి తన దగ్గర విలువైన వజ్రాలున్నాయన్న సంగతి అసలే తెలియదు.





దాంతో... సరే .. ప్రయాణాల్లో ఇద్దరయితే బాగుంటుందని ...ఆ దొంగతో కలిసి ప్రయాణించడానుటకి సరేనని ఆనందంగా ఒప్పుకున్నాడు వజ్రాల వ్యాపారి. ఇద్దరూ తమ ప్రయాణం కొనసాగించారు.

రోజూ పగలంతా ఎవరి వ్యాపారం వారు చేసుకునేవారు. రాత్రికి మాత్రం ఒకే సత్రంలో పడుకునేవారు.

ఈ ప్రయాణంలో దొంగ గారు మాత్రం ఎంతో వినయంతో, మంచి మాటలతో వ్యాపారిని ఆకర్షించేందుకు అడుగడుగునా ప్రయత్నించాడు.

వ్యాపారి మాత్రం తానేదో సాధారణ వ్యాపారం చేసుకుంటున్నానని చెప్పాడు.

క్రమేణా దొంగ గారు వ్యాపారి మనస్సు దోచుకున్నాడు.

వ్యాపారికి మాత్రం ఆతని దుష్టబుద్ధి ఏ మాత్రం తెలియ రాలేదు.

రాత్రిళ్ళు పడుకునే ముందు ఆ మాట ఈ మాట అయినాక వ్యాపారి త్వరగానే గట్టిగా గుర్రుపెడుతూ నిద్రలోకి జారుకునేవాడు.

దొంగ మాత్రం వ్యాపారి తనతో తెచ్చిన వజ్రాలు ఎక్కడ పెట్టాడా? అని నిద్రపోకుండా, ఆతని సామాన్లు అన్నీ వెదికి, తిరిగి వ్యాపారికి అనుమానం రాకుండా యధాస్థానంలో పెట్టేసేవాడు. ఎంత వెదికినా వ్యాపారి తనతో తెచ్చిన వజ్రాల సంచి మాత్రం కనపడక, ఒక రోజు విసుగుతో వ్యాపారి తల క్రింద వున్న తలగడ కిందకు దొంగ తన చేతిని దూర్చేసాడు. అయినా ఫలితం కనిపించదు. నిరాశ పడతాడు.

ప్రతిరోజూ పగలంతా కష్టపడి తిరిగి, రాత్రికి సత్రానికి వస్తున్నారు.

ఉల్లాసంగా కొద్దిసేపు పిచ్చాపాటీ అవగానే వ్యాపారి యధాలాపంగా నిద్రలోకి జారుకుంటున్నాడు. దొంగకు మాత్రం కంటిపై కునుకు వుండటం లేదు. రాత్రంతా ఎంతో వ్యధతో, బాధతో వ్యాపారికి చెందిన ప్రతి వస్తువునూ తడిమి తడిమి చూస్తున్నాడు. అణువణువూ శోధించినా, దొంగ గారికి ఎక్కడా చిన్నపాటి క్లూ కూడా దొరకదు.

ఒక క్షణంలో ఈ వ్యాపారి వజ్రాల వ్యాపారి కాదేమోనని దొంగకు అనుమానం వస్తుంది. వజ్రాల వ్యాపారి తన బిజినెస్ అంతా విజయవంతంగా పూర్తిచేసుకుని తిరుగు ప్రయాణానికి సిద్ధమౌతాడు. తనతో ఇన్ని రోజులుగా వుంటూ మంచి స్నేహితునిగా వున్న దొంగకు వ్యాపారి కృతజ్ఞతలు చెప్పాడు.

అయితే దొంగ మాత్రం ఎంతో చిరాకుగా వుంటాడు. మనస్సు స్థిమితంగా వుండదు. ఎన్నో రోజులుగా రాత్రిళ్ళు నిద్ర లేని కారణంగా దొంగ బహు చిరాకుగా వుంటాడు.

వ్యాపారి మాత్రం మంచి హుషారుగా వున్నాడు. తాను ఇక వెళ్తున్నాని, సెలవ్ ఇప్పించమని దొంగతో వ్యాపారి అనగానే, దొంగ తన ఆవేశాన్ని అదుపు చేసుకోలేక, వ్యాపారి కాళ్ళపై పడి క్షమించమని వేడుకుంటాడు.

ఈ రోజు నుంచి నేను మీ శిష్యుడిని అని ప్రకటిస్తాడు.

నేనెవరో తెలుసా? అని తిరిగి వ్యాపారిని అడుగుతాడు.

నీవు నాతో ప్రయాణించిన మంచి స్నేహితుడవని వ్యాపారి కితాబిస్తాడు.

నిజమే.. నేను మీతో ప్రయాణించిన స్నేహితుడినే...

ఐతే నాలో ఒక దుర్బుద్ధి వుంది. నేను మీతో ప్రయాణించింది... మీరొక గొప్ప వజ్రాల వ్యాపారి అని, మీ దగ్గరున్న వజ్రాలను ఎలాగైనా దొంగిలించాలనే ఆలోచనతోనే మీతో ఏడడుగులు వేయడానికి సిద్ధమయ్యాను.

కానీ, నేను ఈ దేశంలోనే పేరెన్నికగన్న గొప్ప గజ దొంగనని తన నిజస్వరూపం వ్యాపారి ముందుంచాడు.

ఇవేవీ మీకు తెలియదన్నాడు. ఐనప్పటికీ, నేటి నుంచి నేను మీ శిష్యుడినని చెప్పాడు.

ఇదంతా వింటున్న వ్యాపారికి ఏమీ అర్థం కాక, ఏం చెబుతున్నావ్...ఏం చెప్పదలిచావ్ అని సూటిగా ప్రశ్నించాడు. ఉన్నఫళంగా ఏమిటీ మార్పు అని ప్రశ్నించాడు.

దాంతో దొంగ తన మనస్సు విప్పాడు. అయ్యా.. మనం ఇద్దరం గత మూడు నెలలుగా కల్సి వుంటున్నాం. రోజూ పగలు మీరు మీ వ్యాపారానికి వెడితే, నేను నా దోవన ప్రజల్ని మభ్యపెట్టి ఎలాగో సంపాదించే ప్రయత్నం చేసేవాడిని. రాత్రయ్యాక సత్రంలో మీరు గుర్రు పెట్టి సుఖ నిద్రలో వుంటే, నేనేమో నిద్ర పోకుండా, మీతో తెచ్చిన ఆ వజ్రాల సంచిని దొరికి పుచ్చుకుని ఉడాయించాలని ఎంతగానో ప్రయత్నించాను.

ఎంత వెదికినా వజ్రాల జాడే తెలియరాలేదు.నేను పేరు మోసిన ఘరానా దొంగను.

ఐనా కూడా నేను మీ ముందు ఓడిపోయాను. నా ఓటమిని అంగీకరిస్తున్నాను అన్నాడు. ఈవేళ్టి నుండీ మీరే నాకు గురుతుల్యులు అన్నాడు. నేను మీకు సర్వార్పణ అవుతున్నాను అన్నాడు. ఐతే, ఒక్క చిన్న విన్నపం అంటూ, మీరు ఆ వజ్రాల సంచిని ఎక్కడ దాచారో దాని రహస్యం చెప్పమని ప్రాధేయపడ్డాడు.

వ్యాపారి గట్టిగా నవ్వాడు. ఇప్పుడు ఆ రహస్యం చెప్పడంవల్ల ఏం లాభం అని వ్యాపారి ఎదురు ప్రశ్నించాడు.

లాభం వుంటుంది. దయచేసి చెప్పమన్నాడు. మీకెలాంటి అన్యాయం చేయనని వాగ్దానం చేస్తున్నాను. గత మూడు నెలలుగా మీకు అన్యాయం చేయాలనే ప్రయత్నించిన మాట నిజం. ఇకపై మీకెలాంటి అపకారం చేయను. నన్ను నమ్మి, ఆ రహస్యం ఏదో త్వరగా చెప్పమని ప్రాధేయపడ్డాడు.

ఐతే చెబుతా విను అంటూ, వ్యాపారి ఇలా అన్నాడు. నీవు ప్రతిరోజూ నాకు సంబందించిన ప్రతి వస్తువునూ వెదికానంటున్నావు. కానీ నీతో తెచ్చిన నీ సంచీని మాత్రం నీవు ఏ ఒక్కరోజూ వెదక లేదు. నేను ప్రతి రోజూ సాయంత్రం సత్రానికి వచ్చాక, పడుకోబోయే ముందు, నాతోవున్న ఆ వజ్రాల సంచిని నీ సామాన్లలో భద్రంగా వుంచాను. నీవు దుర్బుద్ధితో వజ్రాల సంచీని దొంగిలించాలన్నా, నీవు నీ సామాన్లను వెదుక్కోవనే నేనలా చేసానని వ్యాపారి చెప్పాడని చెప్పి **మెహెర్‌బాబా తన కథ ముగించారు.**





**“నేను అవతారమూర్తిని. ఎల్లవేళలా మీ హృదయాలలో పదిలంగా వున్నాను. ఐనప్పటికీ మీరేమో పరి పరి విధాల పరిభ్రమిస్తున్నారని, బాబా తన ప్రేమికులను హెచ్చరించారు. ప్రతివారిలో వున్న ఆ భగవత్స్వరూపుని మనసారా ఆకాంక్షించమని, బాబా తన సందేశంలో సూచించారు”.** ❀

# భైరమంగళలో భవనాలకు మరమ్మత్తులు

కర్ణాటక రాష్ట్రంలోని భైరమంగళ విశ్వ ఆధ్యాత్మిక కేంద్రంలో గల 10 భవనాలకు తక్షణ మరమ్మతులు చేయించవల్సిన ఆవశ్యకత వుందని స్థానిక బాబా ట్రస్టు కార్యదర్శి శ్రీ వి.దేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడ గల ఈ పది భవనాలు నిర్మించి సుమారు 70 సంవత్సరాలు పైబడింది. ఈ భవనాల నిర్మాణం 1939-40లో అవతారుని సమక్షంలోనే జరిగింది. వీటి మరమ్మత్తులకు గాను ఒక్కొక్క భవనానికి రూ. 1.25 లక్షలు ఖర్చు కాగలదని అంచనా.

వీటికి మరమ్మత్తులతోపాటు సుమారు 300 అడుగుల పొడవున గల స్థానిక కేంద్రం చుట్టూతా ప్రహరీ గోడ నిర్మించాలని నిర్ణయించినట్లు, ఇందుకుగాను రమారమిన రూ.16.50 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేసినట్లు శ్రీ దేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. కాగా బాబా ప్రేమికులు తమ శక్త్యానుసారం లేదా కనీసం రూ.5 వేలు చొప్పన విరాళం అందజేయవలిసిందిగా కోరారు.ఈ మాదిరిగా సుమారు 330మంది ఐదు వేలు రూపాయలు విరాళం పంపిన ఎడల చేపట్టబోయే కార్యం సుగమనం అవుతుందని శ్రీ దేవరావు అభిప్రాయపడ్డారు.

బాబా ప్రేమికులు విరాళాలు పంపగోరువారు **Meher Baba Universal Spiritual Center, BhiradMangala పేరిట DD/Cheque** తీసుకుని పంపవల్సిందిగా శ్రీ దేవరావు (ఫోన్: 09880311569) కోరారు.

# అవతార్ మెహెర్‌బాబా ముటుకూరు సెంటర్

25.02.2011 తెల్లవారు ఝామున బాబాగారి సెంటర్‌లో బాబా గారి ఫోటోను భారీ పూలదండతో అలంకరించాము. సరిగ్గా 5 గంటలకు కర్టెను తొలగించి అవతార్ మెహెర్‌బాబాకి జై అని 7 సార్లు అని ప్రార్ధన, హారతులు చదివాము. ఉదయం 7 గంటలకు ప్రార్ధన అనంతరం నూర్జంపాడు బ్యాంక్ మేనేజరు శ్రీ కాంతారామ్ గారిచే జెండా ఆవిష్కరణ జరిగినది. శ్రీ బాబా గారి ఫోటోను ట్రాక్టరుపై అలంకరించి, మేళ తాళాలతో ఊరేగింపు చేశాము. 117వ జన్మదినం సందర్బంగా ఊరేగింపులో పాల్గొన్న బాల బాలికలకు 117 పెన్నులు, 117 చాక్లెట్లు పంచాము. -కొనిశెట్టి. వెంకట నరసింహారావు, అధ్యక్షులు, నింగా వెంకటేశ్వర్లు, సెక్రెటరీ.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

పెండూ మంగలి షాపుని తెరిచిన రోజున అంటే జూలై 8న బాబావారు వో కథ చెప్పారు. షిరీను సుతుడు వూరికనే కథలు చెప్పడు కదా. మరి ఈ కథ ఎందుకు చెప్పినట్లు అని పాఠకులు అనుకోవచ్చు. కథని ఆసాంతం వింటే బాబావారి మాట మీకే అర్థమవుతుంది.

ఇంతకీ ఆ కథ ఏమిటి అంటే

అనగనగా వోక వూళ్ళో ఒక సద్గురువు వుండే వాడు అదే వూళ్ళో అల్లరి చిల్లర పనులు చేస్తూ, తన్నులు తింటూ, అయినా తనకేమి పట్టనట్లు వో కుర్రాడు తిరిగేవాడు. ఒకరోజున సద్గురువు కుర్రాడిని పట్టుకొన్నాడు నువ్వు నాతో వుంటావా? నా శిష్యరికం చేస్తావా? అని అడిగాడు. ఆ కుర్రాడు బుర్ర అడ్డంగా వూపాడు. నాకిష్టం లేదన్నాడు. అయినా సద్గురువు వదిలి పెట్టలేదు. నా సేవ చేస్తే నీకు బొల్డన్ని శక్తులు వస్తాయన్నాడు. ఆ శక్తులతో నువ్వు కోరింది దొరుకుతుందన్నాడు. ఆ శక్తులతో నువ్వు కోరింది దొరుకుతుందన్నాడు. దేముడి దగ్గరకి కూడా త్వరగా వెళ్ళ గలుగుతావు అన్నాడు. సద్గురువు మాట నచ్చాయి కుర్రాడికి. సరేనన్నాడు. రోజూ వస్తున్నాడు. గురుసేవ చేస్తున్నాడు. శక్తులు దొరికితే వాటితో ఏం చేయాలా అని కలలు కంటున్నాడు. సద్గురువు చిరునవ్వుతో సేవలు అందుకొంటున్నాడు. సద్గురువు చిరునవ్వుతో సేవలు అందుకొంటున్నాడు. అయినా శక్తులు రాలేదు. ఆధ్యాత్మిక భూమికల్లోకి అడుగుపెట్టలేదు. కానీ పట్టు వదల్లేదు. ఆరేళ్ళు గడిచాయి. ఇంతలో అప్పుడు అర్ధమయి గురువు గారు నన్ను దారి మళ్ళించాలనుకొన్నారు. అందుకనే ఇలా నన్ను మభ్యపెట్టారు అనుకొన్నాడు.

ఈ కథలో సద్గురువు చేసిన పనినే సద్గురువులు ఎప్పుడు చేస్తారని బాబావారు అన్నారు. పాత సంస్కారాల వల్ల అనుబంధం వున్నవారికి తాయిలం చూపించినట్లు చూపించి దగ్గరకు తీసుకొంటారు. తమ కొంగు పట్టుకునేలా చేస్తారు. స్థూలంగా చెప్పాలంటే, ఇది సద్గురువుల ధర్మం. ఇదే సద్గురువుల వాంఛితం కూడా అన్నారు.

బాబావారు ఏ కథనీ వూరికనే చెప్పరు కదా! మరి ఈ కథలో దాగిన రహస్యం





వూహించగలరా పాఠక మహాశయా! మెహెర్ ప్రభువు గుణ గానం శ్రోతలుగా మాకు అర్ధమయినా వ్యాఖ్యని చెప్తాము. అది సరి అయినది అవునో కాదో మీరే నిర్ణయించండి.

సద్గురువు కథలో ఆకతాయి పిల్లవాడివంటివారు ప్రేమాశ్రమం, మెహెరాశ్రమం పిల్లలు. దేశ విదేశాల్లో పిల్లలుగ ఎంతమందోవున్నా, ఈ యుగావతారుని సాన్నిధ్యంలో బాల్యం గడిపే అదృష్టం, వోనమాలు నేర్చుకొనే భాగ్యం వీరికే దక్కింది. పరాత్పరునితో వీరిది ఎన్ని జన్మల అనుబంధమో ఎవరికి తెలుసు. తెలిసిన మెహెరుడు పెదవికదపడు. చెప్పడు. మౌన మూర్తికదా మరి. మంచు కొండల్లోనూ, కీకారణ్యాల్లోనో, మనుషులమధ్యనో వుంటూ తపోదీక్షలో వున్న వారికి సహితం దొరకని వరం అన్నెం పున్నెం తెలియని పిల్లలకి దక్కింది. వాళ్ళకి తెలీయకుండానే విశ్వ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పిలవకనే పలికే దైవము నీవేనయ్యా . మెహెర్‌బాబాయ్యా అంటే అనరు మరి.

జూలై ఒకటవతేదీ నుంచి శంకర్ పాటే చెట్టుక్రింద తపస్సు చేస్తున్నాడు. అది బాబా ఆజ్ఞ. శంకర్ సన్యాస దీక్ష పట్టి చాలా కాలమయింది. దేశ దిమ్మరిలా తిరుగుతూ, టోకా వచ్చాడు. బాబా దర్శనం చేశాడు. మనస్సులో కోరిక చెపితే, ఆయనేమో ఆర్నెల్లు తపస్సు చేస్తావా అని అడిగారు. వొంటి పద్దు వుంటావా. చాలా కష్టం సుమా అని హెచ్చరించారు. ‘ఎంత కష్టమయినా ఫరవా లేదు’. మీ ఆజ్ఞ శిరసావహిస్తాను అని ఆర్నెల్లు బాబా చెప్పినట్లున్నాడు. రోజూ టోకాకు ఎందరో సన్యాసులు, యోగులు, ఫకీర్లు వచ్చేవారు.. బాబావారి పరీక్షకి తట్టుకోలేక జారుకొనేవారు. శంకర్ మాత్రం అలా కాదు. గురువాజ్ఞకి తలవంచాడు. బాబావారి మెప్పు పొందాడు. ఇది అందరికీ సాధ్యం కాదు. నేసేర్వాన్ సాధే సంగతే తీసుకోండి. రాజకీయాలకి గుడెబై చెప్పి వచ్చేయమని బాబావారు ఎన్నో సార్లు చెప్పారు. తప్పకుండా బాబా ఇదిగో వచ్చేస్తున్నా రేపోమాపో అనే వాడు తప్ప వచ్చేవాడు కాదు.

వో రోజున శంకర్ గురించి మాట్లాడుతూ, బాబావారు నైసేర్వాన్ ప్రస్తావ తెచ్చారు.

‘నా పట్టు వదులు, ఓ మాయా! నాచేయి అందుకో ఓ సన్యాసి’, అని వివేకానందుడు అంటాడు. ప్రాపంచిక బంధాలని త్రెంచుకోవాలంటే ధైర్యం కావాలి. అదేమీ చిన్న పని

కాదు అని చెప్పారు. నౌసర్వాన్ సంగతే తీసుకోండి. కొన వూపిరి వున్నంత వరకూ బాబాని నమ్మాడు. కానీ రాజకీయాలకి స్వస్తి చెప్ప లేదు. బాబా దగ్గరకీ రాలేదు. ప్రభువే స్వయంగా హితవు చెపితే వినకపోతే 'నీ ఖర్మం' అనాలి.

బాబావారు ఉపవాసం వుంటున్నారు. ఏకాంతవాసం చేస్తున్నారు. అయితేనేం రోజూ మండలి పిల్లలతో కాసేపు గడుపుతున్నారు. పిల్లల్ని రెండు టీములు చెసి క్రికెట్ ఆడేవారు. ఒక టీమ్‌కి బాబా వారు క్యాప్టెన్, రెండో టీమ్ సారధి రుస్తుం. రోజూ వొక మ్యాచ్ ఆడేవారు. అడపా దడపా 'పింగ్ పాంగ్' అనే మరో ఆట ఆడేవారు.

భోజనం చేసేటప్పుడు పెట్టింది తినాలి. పారేయకూడదు. ఇది ప్రభువు ఆజ్ఞ. ఇదేమీ మామూలు ఆజ్ఞ కాదు. అందులో ఎంతో ఆధ్యాత్మిక రహస్యం వుంది. ఈ సంగతి తెలిసి వచ్చింది ఏలాగంటే......

## చేయకుమా, వృధా

ఉపవాసం పేరు చెప్పి తానేమీ తినక పోయినా, మధ్యాహ్న భోజన సమయానికి రోజూ బాబావారు వచ్చేవారు. మండలికీ, పిల్లలకీ స్వయంగా వడ్డించేవారు. వృధా చేయకుండా తినండి అనేవారు. జూలై 9న వడ్డన కొంచెం ఎక్కువైంది. మండలి వారు విస్తళ్ళలో చాలా మిగిలిపోయింది. ఇది బాబావారి కంట పడింది. ఇలా ఎందుకు పారేసారని నిలదీశారు. ఏం చేయమంటావ్ బాబా. ఎక్కువ వడ్డించావు. తినలేక పోయామన్నారు వాళ్ళు. అంతా మీ ఇష్టమేనా! అని అడిగారు బాబా. వడ్డించేవాడిని నేను. ఎంత వడ్డించాలి అనిపిస్తే అంతా వడ్డిస్తాను. పెట్టింది తినడమే మీ వంతు. ఏదీ పారేయ కూడదు. కడుపు నిండినా సరే, పొట్ట పగులుతున్నా సరే తినాల్సిందేనని గతంలోనూ చెప్పాను. పెట్టింది తినాలి. వృధా చేయకూడదని మరిచి పోయారా! అయినా నాకేమైనా పిచ్చా ..ఏమన్నాన్నా. ఎక్కువగా ఎందుకు వడ్డిస్తాను. ఇన్నేళ్ళుగా వున్నారు నాతో. ఆ మాత్రం తెలుసుకోలేక పోయారా, అని చివాట్లు పెట్టారు. పాపం మండలి వారు ఖిన్నులయ్యారు. దించిన తల ఎత్తలేదు. చేసింది చిన్న పొరపాటు. కోల్పోయింది గొప్ప వరం అని బాబావారు చెప్పకనే చెప్పారు. ఈ మార్గం (ఆధ్యాత్మిక మార్గం) సులవైనది కాదు. రోజూ లడ్డూలు తింటున్నంత తేలిక కానే కాదు. వడ్డన పేరుతో వో వరాన్ని ప్రసాదిస్తున్నాను. అది ఎంత మహత్తరమైన వరమో మీరు వూహించ లేదు అన్నారు.

## పెసూ పాఠం

వారానికోసారి నగర్‌కి వెళ్ళడం, కూరలు తేవడం పెసూకి ఇచ్చిన పని. నగర్‌కి బయలుదేరమంటే, అందరూ శుభ్రమైన బట్టలు వేసుకొని ముచ్చటగా తయారవుతారు. పెసూ అందరివంటి వాడు. చిరిగిన బట్టలతో వెళ్ళేవాడు. రుస్తుం చాలాసార్లు చెప్పాడు.





వెళ్ళేది నగర్‌కి. అందరూ చూస్తారు. మంచి బట్టలు వేసుకో. పోనీ నేను డబ్బులు ఇస్తాను. కొత్త బట్టలు కుట్టించుకో అన్నాడు. రుస్తుం మాటని పెసూ పట్టించు కోలేదు. సరికదా తన ధోరణి వదల లేదు. రుస్తుం తలబాదుకున్నాడు.

ఒక రోజున పెసూ పర్వానదిలో ఈతకి వెళ్ళాడు. వొడ్డున బట్టలు విప్పి, నదిలోకి దిగాడు. ఇదే అదను అనుకొన్న రుస్తుం. బాబాకి చెప్పాడు తన ప్లాను. జగన్నాటకుడికి నచ్చింది కానీయమన్నాడు. అంతే, రుస్తుం చడీ చప్పుడు చేయకుండా వెళ్ళి, పెసూ బట్టల్ని ముక్కలు ముక్కలుగా చింపేశాడు పాపం! ఈ సంగతి తెలియని పెసూ, పర్వానదిలో హాయిగా చాలాసేపు ఈత కొట్టాడు. ముక్కలు ముక్కలుగా కత్తిరించిన బట్టల్ని చూడగానే ఆ ఆనందం, హాయి గాలికి ఎగిరి పోయినాయి. దుఖ ముంచుకువచ్చింది. ఎవరీ దుర్మార్గానికి పాలు పడ్డారని కోపం వచ్చింది. వెంటనే, తువ్వాలు చుట్టుకొని బాబా దగ్గరకి పరుగెత్తాడు. అప్పుడు బాబావారు పిల్లలకి భోజనం వడ్డిస్తున్నారు. పరిగెడ్తూ వచ్చాడేమో వూపిరి అందలేదు. 'బాబా, రుస్తుం, రుస్తం.. అంటూ ఆయాస పడుతుంటే, బాబావారు పట్టించు కోలేదు. సరికదా పెసూ మాటలకి అడ్డం తగిలారు. ఇక్కడేం చేస్తున్నావ్. బజారుకెళ్ళి నిమ్మకాయలు తెమ్మనాను. తెచ్చావా అని ఎదురు ప్రశ్న వేశారు.

పాపం పెసూ తన గోడు వెళ్ళ బోసుకోబోయాడు. బాబా పట్టించుకుంటే కదా. బాబా...రుస్తం ఏం చేశాడంటే అని పెసూ చెప్పబోవటం, బాబా వెంటనే నిమ్మకాయల గురించి అడగటం, పిల్లలకి నవ్వు తెప్పించింది. నవ్వితే బాబాకి ఎక్కడ కోపం వస్తుందో, పెసూ బాధ పడతాడేమోనని పిల్లలు నవ్వుని పెదవులు దాట నివ్వలేదు. సరే ఇహ పెసూ సంగతికి వస్తే, రెండు మూడు సార్లు ప్రయత్నించాడు. బాబా మాట వినటం లేదనిపించింది. ఏం చేయాలో పాలు పోలేదు. తల దించుకొని తన గదికి వెళ్ళాడు. పెసూ నిష్క్రమించగానే, బాబావారు పక పకా నవ్వారు. అ నవ్వు ఒక్క మౌన మూర్తికే సాధ్యం. పిల్లల సంగతి చెప్పనక్కర్లేదు. అప్పటి వరకూ నవ్వు దాచుకోలేక సతమతమవుతున్న వాళ్ళు ప్రభువుతో పాటు హాయిగా నవ్వేశారు.

## బిత్తర పోయిన ప్లీడరు

ప్లీడరు కొత్తగా వచ్చాడు. ఇంకా ఏ పనీ చెప్ప లేదు. ఏ పని చెప్పినా చేస్తానన్నాడు సరే మంచిది అన్నారు బాబా.

మెహెరాబాద్‌కీ టోకాకి పోలిక లేదు. ఒకప్పుడు బ్రిటీషు సేన వున్న చోటు కావటంతో మెహెరాబాద్‌లో అన్ని వసతులున్నాయి. స్నానాలకి స్నానాలగదులు, కాలు ముడుచుకోడానికి పాయఖానాలు వున్నాయి. కొన్ని ఇప్పటికీ కన్పిస్తాయి. మరి టోకాలో రోజుకో చేదు అనుభవం ఎదురవుతోంది. ఇది నిర్జన ప్రదేశం. నది వొడ్డు. తేమ

ఎక్కువ. చుట్టురా చెట్లు, పుట్టలతో ఇదొక అడవి. ఈ అడవి ఎందుకు నచ్చిందో బాబావారికి తెలియాలి. ఇక్కడ ఫలానా వసతులు వున్నాయని చెప్పేకంటే, ఏమి లేవో చెప్పటం తేలిక. ఆశ్రమం వూడ్చే పని వాళ్ళు లేరు. ఫ్లష్ టాయిలెట్లు, సెప్టిక్ టాంకీలు లేవు. పాయఖానాలు శుభ్రం చేసే పాకీవారు లేరు. మండలివారిపైనే పడింది ఈ పని కూడా. స్త్రీ మండలి టాయిలెట్లని మసాజీ శుభ్రం చేస్తున్నాడు. పిల్లల పాయఖానాలని రోజూ ఎవరో ఒకరు పురుష మండలివారే కడిగి శుభ్రంగా పెడ్తున్నారు. తమ కాలకృత్యాలకి మాత్రం నది వొడ్డుకి వెడుతున్నారు.

ప్లీడరు టోకా వచ్చే నాటి పరిస్థితి ఇది. పని ఇచ్చినా చేస్తాననగానే బాబావారు రెండు పనులు చెప్పారు. ఈ రెండింటిలో ఏది నచ్చితే, అది చేయమన్నారు. మొదటి పని– పాయఖానాలు శుభ్రం చేయటం. రెండవ పని మంచి నీళ్ళు తప్ప ఇంకేమీ ముట్టకుండా ఏడు నెలల ఉపవాసం వుండటం. బాబా వారి మాటల్ని శ్రద్ధగా విన్నాడు. కాస్సేపు ఆలోచించాడు. రెండో పనే నచ్చింది. ఆ మాటే చెప్పాడు. అతని ధోరణి బాబాకి నచ్చి నట్లులేదు. అందుకనే పాయఖానాలని శుభ్రం చేయటం సిగ్గు పడాల్సిన పని కాదని చెప్పారు. ప్రభువుగా మేము చేసే పని పాయఖానాలని శుభ్రం చేయడమే, నీకు తెలుసా? అని అడిగారు. బిత్తర పోయాడు ప్లీడరు. సంస్కారాలు కూడా పాయఖానాల వంటివి. వీటినే మేము తుడిచి వేస్తాము. ఈ మా పని మీ కళ్ళకి కనపడదు. నువ్వు కళ్ళకి కనబడే పాయఖానాలని శుభ్రం చేయి. కంటి చూపుకి అందని వాటిని శుభ్రం చేసే బాధ్యత నాది అన్నారు. ఇంకో పని ఏదీ వద్దు నీకు. ఈ పనే చేయి, చాలు అన్నారు.

ప్లీడరు ఆలోచనలో పడ్డాడు. ఏం చెప్పాలా తెలియలేదు. ఏం చెపితే బాగుంటుంది అర్థం కాలేదు. ఇతగాడి తటపటాయింపు చూసిన బాబావారు సరే, నీ ఇష్టం. లేకపోతే, ఇంకోపని అప్పగిస్తాలే అన్నారు. హమ్మయ్య అని వూపిరి తీసుకొన్నాడు ప్లీడరు.

గుస్తాద్ గారి తమ్ముడు షోహరాబ్‌కి వో రోజున బ్రహ్మాండమయిన ఆలోచన వచ్చింది. ప్రక్కనే నది ప్రవహిస్తోంది కదా. అందులో రోజూ ఈతకి వెడితే బాగుంటుంది. వో నాలుగు ఐదు మైళ్ళు రోజూ ఈదితే, ఆరోగ్యానికి ఆరోగ్యం, వ్యాయామానికి వ్యాయామం అనుకొన్నాడు. ఈ మాటనే బాబా వారితో చెప్పాడు. బాబావారేమన్నారు తెలుసా? నదిలో దేనికి, ఈదితే సముద్రంలో ఈదాలి అన్నారు. ఛాన్జీ, బువాసాహెబ్‌లు ప్రేమ సాగరంలో ఈదుతూనే ఆవలి గట్టుకి చేరారు అని గుర్తుచేశారు. మీకు తెలియకుండానే నా ప్రేమసాగరంలో తేలుతున్నారని శెలవిచ్చారు.

## నిత్య మంగళ ఆరతి

జూలై 10వ తేదీ గురువారం వో పర్వదినం. ఈవేళ్టితో యుగావతారుడు





మౌనావతారుడిగా మారి మూడేళ్ళయింది. ప్రభువు పాదాభిషేకం చేసి తరించారు అందరూ. పిల్లలు పెద్దలు భక్తి శ్రద్ధలతో శ్రీవారికి తలంటి పోశారు. బాబా వారి స్వీయ గుజరాతీ రచన – 'బుజావే నార' ఆరతిని మనసారా పాడారు. ప్రభువు స్వయంగా ప్రసాదం పంచి పెట్టారందరికీ. ఇదంతా మధ్యాహ్నం రెండు గంటల నుంచి జరిగిన కార్యక్రమం. ఆవేళ్టి నుంచే గుజరాతీ ఆరతి నిత్య మంగళ ఆరతిగా మారింది. రోజూ బాబావారి కోసం, 'బుజావే' ఆరతి పాడటం మొదలయింది.

టోకా వచ్చాక కూడా బాబావారు ఏకాంత వాసం చేస్తున్నారు. అలా అని తమ గదికే పరిమితం కావటం లేదు. రోజూ ఆశ్రమం అంతా తిరిగి ఎవరెవరు ఏ పని ఎలా చేస్తున్నదీ గమనిస్తున్నారు. లోపాలుంటే ఎత్తిచూపుతున్నారు. రోజూ నది వొడ్డున వ్యాహ్యాళికి వెడుతున్నారు. పౌర్ణమి రాత్రి వస్తే పడవ ప్రయాణం చేస్తున్నారు. పిల్లలు, మండలి వారు కూడా బాబావారితో నదిలో విహరిస్తున్నారు. రోజూ బాబావారు పిల్లలతో ఎక్కువ సేపు గడపుతున్నారు. ఏదో ఒక ఆధ్యాత్మిక సంగతి చెప్తున్నారు. ఆధ్యాత్మిక పాఠాల్లో లేని రోజున వాళ్ళతో క్రికెట్ పింగి–పాంగ్ ఆడుతున్నారు. చదువుకొనే రోజుల నుంచీ బాబా వారికి క్రికెట్టు ఇష్టమైన ఆట. అందుకనే రోజూ టోకాలో క్రికెట్ మ్యాచ్ వుంటోంది. ఒక టీమ్‌కి బాబావారే సారధి. రెండవ టీమ్‌కి రుస్తుం క్యాప్టెన్. ఇహ స్కూలు సంగతికి వస్తే, జూలై 15న దేశ్‌పాండే, ఎడ్కే కొత్త టీచర్లుగా చేరారు. స్కూలు రోజూ నడుస్తోంది. పాఠాలు చెప్తున్నారు. పరీక్షలు పెడుతున్నారు. సృష్టికే పాఠాలు చెప్పి, నడిపించే విధాత స్కూలు పాఠాలు ఎలా చెప్పబడుతోందీ వో కంట గమనిస్తున్నారు. బహుశా ముందు కాలపు దైవోన్మత్తులు, గురువులు, సద్గురువుల శిక్షణా కేంద్రం ఈ పరబ్రహ్మ పరమాత్మ పాఠశాలకు వచ్చు. అందుకే అంత శ్రద్ధ అనుకోవాలి.

దేశ్ పాండే టీచరుగా చేరిన రోజున, నలుగురు పిల్లల్ని మెహెరాశ్రమం నుంచి ప్రేమాశ్రమానికి మార్చారు. బాబా వారి ఆదేశాలని జంషెడ్ అఫ్‌సేరీ పెడచెవిని పెడుతున్నాడు. పట్టించుకోవటం లేదు. అందుకనే జూలై 21న ఆ కుర్రాడిని వెళ్ళి పొమ్మనారు. అఫ్‌సేరికి చీమయినా కుట్టినట్లు లేదు. అయ్యో పొరపాటు చేసేనేమో ప్రభువు దండించాడు నా తప్పుకి అన్న భావన వాడిలో కొంచెం కూడా కనబడలేదు. వాడి ప్రభావం అనండి, జగన్నాటకంలో మరో ఘట్టం అనండి ఏదయితేనేం, జూలై 22న ఆఘా ఆలీ ప్రవర్తన బాగా లేదు. వెంటనే వాడిని బాబావారు మెహెరాశ్రమానికి పంపేసారు. ఆలీ సంగతి పాఠకులకి తెలుసు కదా. పిల్లవాడైనా ప్రభువుకి దగ్గరయినవాడు. మరి అటువంటివాడిని ప్రభువుకి దూరంగా వెళ్ళమంటే తట్టుకోగలడా? ఆ రాత్రి నిద్ర పోలేదు. కన్నీరు మున్నీరుగా ఏడుస్తూనే వున్నాడు. అయినా ఎందుకో దయామూర్తి హృదయం కరగ లేదు. సరికదా ఇంకో ఇద్దరి పై ఇంకా గట్టి శిక్ష పడింది. జంషెడ్

ఖాన్, మెహెదీ ఖాన్‌లు జూలై 23న స్కూలు మానేశారు. ఇలా ఖాన్ ద్వయం వెళ్ళి పోవటం బాబావారికి సుతరామూ నచ్చ దనుకొన్నారు కొందరు. కానీ, బాబావారిలో ఆ భావన కనబడలేదు సరికదా హమ్మయ్య! నా భుజాలపై భారం తగ్గిందన్నారు. వీళ్ళ భారాన్ని ఆర్నెల్లు వోపికగా భరించాను. ఇప్పుడు కొంచెం హాయిగా వూపిరి తీసుకొంటాను అన్నారు.

మర్నాడు సాయంత్రం అంటే జూలై 24న కనబడిన దృశ్యం ఆశ్చర్యం కల్గించింది. చిరాకూ పుట్టించింది. పిల్లలు ఒక్కసారే ఏడుపు అందుకొన్నారు. ఒక్కళ్ళా.. ఇద్దరా చాలా మంది ఎక్కి ఎక్కి ఏడుస్తున్నారు. ఎవరేమి చెప్పినా వినటం లేదు. ఏడుపు మానటం లేదు. ఏమయింది వీళ్ళకి అని ఆశ్రమ సిబ్బంది కంగారు పడుతుంటే, 'మీ వల్లనే పిల్లలు ఇలా తయారయ్యారు అని బాబా నాలుగు అక్షింతలు వేశారు. దీంతో వాళ్ళు ఇంకాస్తంత గాభరా పడ్డారు. ఇదేమీ పట్టనట్లు బాబావారు కొంచెం నిష్టూరంగా మాట్లాడారు. ఇన్ని రోజుల శ్రమ వృధ అయింది. వందలు వేల డబ్బు బూడిద పాలైంది. ఇహ ఆశ్రమం మూసివేస్తేనే మంచిది అన్నారు.

### ఆగిన టోకా బస్సు

పిల్లలని చూడటానికి తల్లిదండ్రులకి అనుమతి వుంది. ఇందుకోసం నగర్ నుంచి టోకాకి రోజూ బస్సు పెట్టారు. ప్రయాణ వసతి చాలా తక్కువైన ఆ రోజుల్లో అహమ్మద్ నగర్ నుంచి టోకా రావటం అంత సులభం కాదు. దూరం కేవలం 80 కిలో మీటర్లే అయినా ప్రయాణ సాధనాలు తక్కువ. అందుకనే ఉచిత బస్సు సదుపాయం కల్పించారు. అయితే, జూలై 20వ తేదీ నుంచి ఈ సేవకి స్వస్తి పలికారు. ఎవరైనా రావాలనుకొంటే రండి. ఎన్నిసార్లయిన రండి. మీ పిల్లల్ని చూసుకోండి. కానీ రాను పోనూ ఏర్పాట్ల బాధ్యత ఇహ పైన మీదేనని బాబా స్పష్టంగా ప్రకటించారు.

జూలై 23వ మెరిడిత్ మహాశయుడికి పిలుపు వెళ్లింది. హుటాహుటీన బాబా సన్నిధికి వచ్చాడు. బాబా మాటలు ఆసాంతం విన్నాడు. ఆనందంతో మనసుగెంతులు వేసింది. ఛాతీ విచ్చుకొంది.

ఇంతకీ బాబావారు ఏమి శెలవిచ్చారు.? నేనే రప్పించాను నిన్ను ఇక్కడికి అన్నారు. నీ జీవితాన్ని సార్థకం చేస్తానని హామీ ఇచ్చారు. నువ్వు నా కోసం పని చేస్తావ్ కానీ నేను నీ ద్వారా పని చేస్తాను పశ్చిమ దేశాల్లో అన్నారు. విశ్వధాముడు పిలిచి, నీ ద్వారా నేను నా విశ్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తానని అంటే, ఆకాశంలో తేలిపోతారు ఎవరైనా. మన మెరెడిత్ దొరగారి సంగతి వేరే చెప్పాలా? బాబావారు ఏమాట ఎందుకు అంటారో, ఎవరిని ఎందుకు ఉబ్బి వేస్తారో చరిత్ర కారుడికే తెలుస్తుంది.





అది ఎవరికీ అంతుచిక్కదు. తెల్లవారైనా, నల్ల వారైనా సరే! జూలై 24న తేదీన ఆశ్రమం పిల్లల్ని ఎవర్నీ బాబా దగ్గరకి వేళ్లనీయ లేదు. ప్రియతముని దర్శనం కల్గించ లేదు. రోజూ స్కూలుకి వచ్చే బాబావారు ఆ వేళ ఆశ్రమంతా కలివిడిగా తిరిగారు కానీ స్కూల్లో అడుగు పెట్టలేదు. ఎందుకో తెలుసా?

నిన్న (జూలై 23వ తేదీన) పిల్లలు అదుపు తప్పారట. ప్రవర్తన బాగా లేదుట. అందుకే ఈ శిక్ష. ప్రభువుని విడిచి వుండలేమనే ఆ చిన్నారులకి ఇది పెద్ద శిక్ష. పిలిస్తే, పలికే మౌనావాతారనిలో కూడా ఇంత కాఠిన్యం దాగి వుంటుందా అనిపించింది చూసే వారికి. ఇందులో ఏదో మర్మం దాగి వుందనుకొన్నారు.

మీ భావన సరైనది అంటున్నట్లు, బాబా వారు ఆఘా ఆలీని కూడా వదల్లేదు. రేపటి నుంచి వీడ్ని స్కూలుకి పంపండి అని ఆదేశించారు. కిమ్మలేదు ఆ కుర్రాడు. స్కూలుకి వెడుతున్నాడు. మనస్సులో మాత్రం దుఖం పొంగిపొర్లుతోంది. కళ్ళు వరదలై ప్రవహిస్తున్నాయి. ఈ బాధని తట్టుకోలేక సతమతమౌతున్నాడు. ఏమనుకొన్నాడో ఏమిటో, 'నన్ను బొంబాయి పంపించేయండి వెంటనే మా వూరెళ్ళి పోతాను' అన్నాడు. మండలి వారు ఆలీ మాటని బాబావారి చెవిన వేశారు. ఆయన ఎందుకు? ఏమిటి? అని అడగ లేదు సరికదా, రఫీమని అన్నారు, వెళ్ళి పోతాడా! అయితే వెళ్ళనీయండి అని. తక్షణమే వెళ్ళి పొమ్మని సంజ్ఞ చేశారు. ఏమిటీ ఈ విపరీతం? ఏమయింది ఆలీ ఏమయిపోతాడీ కుర్రాడు? అని రావ్‌సాహెబ్ కొట్టుకుపోయాడు. బాబాతో ప్రాధేయ పడ్డాడు. క్షమించండి ఆలీని అని వేడుకొన్నాడు. మిగిలిన మండలి వారూ అదే మాట చెప్పారు. మౌనావతారునికి దయ వో పట్టాన రాలేదు. చాలాసేపు పట్టింది అనేకంటే చాలా గంటలు పట్టింది అంటే సబబు. ఏది ఏమయినతేనేం, కథ సుఖాంతమైంది. విశ్వధాముడు ఆలీని క్షమించాడు. అందరూ హమ్మయ్య అని వూపిరి తీసుకొన్నారు. నిద్రకి జారుకొన్నారు తెల్లవారాక మిగిలిన పిల్లలకి క్షమాభిక్ష లభించింది. బాబా దర్శనానికి అనుమతి వచ్చింది.

– సశేషం

# వంకాయల వారింట్లో....వివాహం

శ్రీమతి శ్రీ వంకాయల హరగోపాల్, మహాలక్ష్మి తమ కుమారుడు మెహెర్ వెంకట నాగ విజయ్ కుమార్ వివాహం చి.ల.సౌ. శ్రీనాగ వెంకట లక్ష్మీపావని స్వాతితో వివాహం నరసరావుపేటలో 2011 మే 14న శనివారం రాత్రి 11.21 నిముషాలకు ఏర్పాటుచేసినట్లు ఆహ్వానం పంపారు.

# ప్రార్ధనలు

ప్రభుస్తుతి, పశ్చాత్తాప ప్రార్ధనలు శ్రీ మంచం బుచ్చిలింగప్ప శాస్త్రి గారు ద్విపదలో రాసినది పాఠకులకు ప్రత్యేకంగా గత నెల ప్రచురించడమైనది. కాగా ఇందుకు సంబందించిన వివరాలు తెలిసిన వారు పంపవల్సిందిగా కోరగా ఏలూరు బాబా సెంటర్ అధ్యక్షులు శ్రీ సత్యన్నారాయణ, అలాగే శ్రీ యు. బాపిరాజు, మంచం బుచ్చిలింగప్ప శాస్త్రి గారి గురించి ఇలా తెలియజేశారు.

శ్రీ శాస్త్రి గారు శతావధాని. గొప్ప వక్త. పశ్చిమ గోదావరి జిల్లాలోని తణుకు తాలూకాలో గల **వడలి** గ్రామస్థులు. 1950వ దశకంలో అవతారుని ఎదుట కూర్చొన్న సమయంలో ఆంగ్లం లోని ప్రభుస్తుతి - పశ్చాత్తాప ప్రార్ధనలను 'ద్విపద'లో రాసి, అవతారుని ఎదుట ఆలపించి 'శభాష్' అనిపించుకున్నారని శ్రీ సత్యన్నారాయణ, బాపిరాజు చెప్పారు. సర్కారు జిల్లాల్లోని పలువురు బాబా ప్రేమికులు ద్విపదలోని ఈ ప్రార్ధనలే నేటికీ పఠిస్తున్నారని బాపిరాజు చెప్పారు.

ఐతే, 1960 తర్వాత ప్రభుస్తుతిని క్రొత్తగా వచనంలో రాయడంతో, పాత తరం వారి రచన వెనుకకు వెళ్ళిందని సూత్రప్రాయంగా తెలిపారు. ఇది ఇలా వుండగా శ్రీ శాస్త్రి గారి మనుమరాలు విజయవాడలో స్థిరపడ్డారని, వారు తమకు చాలా సమీపంలోనే వుంటారని డా. ఇ. ఎ. యస్. ప్రభాకరరావు, విజయవాడ తెలియజేశారు. శ్రీ చింతా సర్వారావు, వారి కుమారుడు శ్రీ చింతా సాయిబాబా అవతారుని అమరతిధి రోజైన జనవరి 31న ద్విపదలోని ప్రభుస్తుతిని నేటికీ ఆలాపిస్తున్నారు.

# కామారెడ్డి

అవతార్ మెహెర్‌బాబా సెంటర్ కామారెడ్డి ప్రేమాలయము యొక్క గోపురముపైన 27.04.2011 బుధవారం శిఖరారోహనము చేయడము జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు కామారెడ్డి ప్రేమిక బృందము పలువురు హాజరైనారని ప్రెసిడెంట్ ఎల్లంకి రాజేశం, వైస్ ప్రెసిడింట్, కొమిరిశెట్టి గంగాధర్, సెక్రెటరీ సిద్దంశెట్టి వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు.

## మిర్యాలగూడలో

మిర్యాలగూడలో ప్రేమిక సహవాస్ 20.05.2010న ఉదయం 4:30 నుండి సాయంత్రం 2 గంటల వరకు ఏర్పాటు చేసినట్లు శ్రీ గోపగాని నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు.





# త్రినాధ్ రధో బాబాలో ఐక్యం



త్రినాధ్ రధో (88) 2011 మే 12, ఉదయం 10.45 నిముషాలకు బాబాలో ఐక్యమయ్యారు. ఆయన కొంతకాలంగా అస్వస్థతతో వున్నారు. విచిత్రం ఏమంటే, ఫిబ్రవరి 10న మంచినీళ్ళు అనుకుని బాత్రూంలు క్లీనింగ్‌కై వాడే యాసిడ్‌ను దురదృష్టవశాత్తూ ఆయన త్రాగేశారు. స్థానిక ఆసుపత్రిలో వైద్యులు చికిత్స చేసి డిశ్చార్జి చేసి పంపినా కూడా , ఆయన తరచు శ్వాస సంబందంగా గత రెండు నెలలుగా ఇబ్బంది అనుభవిస్తున్నారని బాబా ప్రేమికులు తెలియజేశారు. మెహెర్‌బాబా గురించి అనేక విషయాలు ఎంతో వివరంగా, సాధికారికంగా , అనర్గళంగా మాట్లాడే రధో గారికి ఆనాటి నుండీ మాట్లాడలేక ఇబ్బంది పడ్డారని తెలిపారు. కాగా, మే 12న తీవ్ర గుండెపోటుతో బాబాలో ఐక్యమయ్యారు.

1969లో అవతారుడిని మెహెరాబాద్‌లో దర్శించుకున్నానని ఆయన చెప్పేవారు. గుంటూరు బాబా ప్రేమికులు శ్రీ ఎన్.వి.రమణయ్య వీరికి సమీప బంధువులు. శ్రీ రమణయ్య ద్వారానే శ్రీ రధో బాబా ప్రేమ పరిధిలోకి వచ్చానని పేర్కొనేవారు. ఆ దరిమిలా, తీరిక చిక్కినప్పుడల్లా అవతారుని సందేశాలను పఠించడం, రచనా వ్యాసాంగం, ప్రసంగించడమే వారి ప్రధాన వ్యాపకంగా వుండింది. 2011 జనవరి మాసంలో కూడా శ్రీ రధో మెహెర్‌బాబాపై ఓ వ్యాసం రాసి ప్రచురణకై మెహెర్‌బాబా మాస పత్రికకు పంపారు. **'అతని సేవలో'** పేరిట బాబా సానిధ్యంలో బాబా సేవలో ఆయన గడిపిన తన జీవిత విశేషాలతో ఒక గ్రంధాన్ని ఆయన ప్రచురించారు.

నిరంతరం బాబా నామ స్మరణలో గడిపి, బాబాలో ఐక్యమైన ధన్యులు శ్రీ రధో. అందరినీ ప్రేమగా పేరు పేరునా పలకరించే రధో గారు బాబా ప్రేమిక కుటుంబంలో ప్రత్యేక వ్యక్తి అనే చెప్పాలి. ఆయన మెహెర్ ప్రేమికుల సాంగత్యం, స్నేహాన్ని అమితంగా కోరుకునేవారు. ఆయన విశాఖలో వున్నా, హైదరాబాద్‌లో వున్నా.. తరచు టెలిఫోన్‌లోనైనా పలకరించి కుశల ప్రశ్నలు అడిగేవారు.

మెహెర్‌బాబా పత్రిక పక్షాన వారి కుటుంబసభ్యులందరికీ మా ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేసుకుంటున్నాం.

**-సంపాదకవర్గం**

# డాన్-ఇ-స్టీవెన్సు బాబాలో ఐక్యం



**బాబా ప్రేమికులు డాన్-ఇ-స్టీవెన్సు** 2011 ఏప్రిల్ 26న, లండన్ కాలమాన ప్రకారం, ఉ. 6.15 నిముషాలకు బాబాలో ఐక్యమయ్యారు. ఆయన అంత్యక్రియలు 2011 మే 19 లండన్‌లో జరుగుతాయని స్థానిక బాబా ప్రేమికులు తెలిపారు. గాడ్ స్పీక్స్ గ్రంధ సంపాదకుడిగా డాన్ బాబా ప్రేమికులందరికీ సుపరిచితులు. 'గాడ్‌స్పీక్స్'లోని ప్రతి అక్షరం ఎంతో విలువైందనేవారాయన.

మెహెర్‌బాబాను సాక్షాత్తూ భగవంతునిగా ఆరాధించే ప్రేమికులలో ముఖ్యుడు డాన్-ఇ-స్టీవెన్సు. మెహెరునికి తన జీవితాన్ని అంకితమిచ్చిన ధన్యుడు డాన్ అని బాబా ట్రస్టు చైర్మన్ భావూ కల్చూరీ ఒక ప్రకటనలో తెలిపారు. డాన్ అంటే అవతారునికీ ఎంతో ప్రేమ వుండిందని, ఆయన బాబాలో ఐక్యమయ్యారని శ్రీ భావూ తన ప్రకటనలో తెలిపారు.

**డాన్ గురించి క్లుప్తంగా.....** మెహెర్‌బాబాతో తన తొలి పరిచయం గురించి **డాన్** చెబుతూ తాను తొలిసారిగా న్యూయార్క్ నగరంలో ఐ.వీ డ్యూస్ అనే బాబా ప్రేమికురాలి ద్వారా మెహెర్‌బాబాను 1950 దశకంలో దర్శించుకున్నానన్నారు. తొలినాడే బాబా నా మనస్సు దోచుకున్నాడన్నారు. భౌతిక శాస్త్రాన్ని అధ్యయనం చేసిన నేను, దేముడు అనేవాడు ఉన్నాడంటేనే విశ్వసించలేని, నమ్మలేని మనస్తత్వం గల నేను, ఏసు క్రీస్తును తప్పించి మరొకరిని ఆరాధించలేని దేశంలో పుట్టిన నాకు, తొలి చూపులోనే మెహెర్‌బాబాలో దైవత్వాన్ని దర్శించుకున్నానన్నారు. ఆ క్షణంలో 'నా' గురించి అన్నీ మరచి పోయానా అనిపిస్తుంది. ఆ రోజున మెహెర్‌బాబా నన్నొక చంటి పిల్లవాడిలా దగ్గరకు తీసుకున్నారు. సున్నితంగా





ఆలింగనం ఇచ్చారు. ఆ ఆలింగనం, ఆయన స్పర్శ, నన్ను పునీతుడ్ని చేసాయి. ఆనాటి నుంచీ నేనాయన్ని నా గురువు, దైవంగా భావిస్తున్నానని డాన్-ఇ-స్టీవెన్సు అన్నారు.

1952 నుంచి మెహెర్‌బాబాను ఎన్నిసార్లు దర్శించుకున్నారని ఒకరు అడిగితే, నా ఉద్యోగరీత్యా - ఇండియాకు సంవత్సరంలో రెండు, మూడుసార్లు వస్తుండేవాడ్ని. అప్పుడల్లా మెహెదాబాద్‌కి వెళ్ళేవాడ్ని అని ఆయన అన్నారు. డాన్ న్యూయార్క్ నగరంలో ఒక పెట్రోలు ఆయిలు కంపెనీలో, మార్కెటింగ్ విభాగంలో వైస్ ప్రెసిడెంట్ వంటి ఉన్నత పదవిలో పనిచేసి రిటైరయ్యారు. అంతేకాదు, మెహెర్‌బాబా ఎక్కడున్నా, ఏ ప్రాంతంలో ఆయన పర్యటిస్తున్నా - ఆయన్ని దర్శించుకునే అవకాశం, ఆ భాగ్యం బాబా ఆయనకు కల్పించారు. అంటే An open invitation అందుకున్న విశేష వ్యక్తి 'డాన్'. బాబా ఏకాంత వాసంలో ఉన్నప్పటికి డాన్‌కు బాబాను దర్శించుకునే అవకాశం ఉండేదని ఆయన చెప్పారు. మెహెర్‌బాబాను మీరు ఇన్నిసార్లు దర్శించుకున్నారు కదా! **మీరు మెహెర్‌బాబా నుండి అందుకున్న ఇష్టమైన విషయాలు? అనగానే ...** ఉదయాన్నే బాబాను దర్శించుకున్నప్పుడు, నన్నే కాదు, బాబా ప్రేమికులందరినీ పేరు పేరునా ..1) బాగా నిద్రపట్టిందా? (Did you sleep well?) 2) తీసుకున్న ఆహారం బాగా జీర్ణమయిందా? (Did you digest well?) 3) సుఖ విరోచనం అయిందా? (Did you good visit to toilet?) అని బాబా తన ప్రేమికుల్ని ప్రశ్నించేవారు. ఈ ప్రశ్నలు నేరుగా నా హృదయాన్ని తాకేవి. నా తండ్రిలాగా, ఒక మిత్రునిలాగ ఆయన వేసే ఈ కుశల ప్రశ్నల తీరు, నన్నే కాదు - మరెవ్వరి హృదయాల్నైనా కదిలించ గలవన్నారు. ఈ ప్రశ్నలతో బాబా ఏమనేవారంటే, మీ దేహాన్ని జాగ్రత్తగా చూసుకోండనేవారు. లేదంటే మీ విధులు మీరు సక్రమంగా నిర్వర్తించలేరని హెచ్చరించేవారు. ఇలా సాధారణ ఆరోగ్య సూత్రాలు అడుగుతుంటే ఆయన సమక్షంలో నన్ను నేను మరిచిపోయేవాడినని డాన్ అన్నారు.

**'గాడ్‌స్పీక్స్' - భగద్వచనం గురించి** ప్రస్తావిస్తూ, ఈ గ్రంథ్నాన్ని మెహెర్‌బాబా నవజీవనం ప్రారంభించడానికి ముందే, తన మండలి సభ్యుడైన డా. ఘనీ మున్సిఫ్‌కు డిక్టేట్ చేశారు. ఆ తర్వాత మండలి సభ్యుడైన ఏరుచ్ బాబా చెప్పిన విషయాలను ప్రస్తుతం మనం చూస్తున్న గాడ్‌స్పీక్స్ గ్రంథంలో మొదట్నుంచి ఎనిమిది చాప్టర్లు గ్రంథస్థం చేశారు. బాబా ఆదేశాల మేరకు ఈ గ్రంథం ముగింపుగా ఏరుచ్ బాబా ఆలోచనలకు అనుగుణంగా తొమ్మిది, పది చాప్టర్లు రాసి, బాబాకు చూపించి ఆయన అనుమతితో గాడ్‌స్పీక్స్ గ్రంథాన్ని పూర్తిచేశారు.

ఈ దశలో మెహెర్‌బాబాను దర్శించుకునే సమయంలో, గాడ్‌స్పీక్స్ మాన్యుస్క్రిప్ట్, చిత్తుప్రతిని ఆసాంతం చదివి భాషాపరంగా అవసరమైతే సరిదిద్దమని నాకూ, ఐవీ డ్యూస్ (న్యూయార్క్)కు ఇచ్చారు. ఈ ఎడిటింగ్ కార్యక్రమం కేవలం ఆరు వారాల్లో పూర్తికావాలని బాబా మమ్మల్ని ఆదేశించారు. బాబా ఆదేశించినట్లు ఆరు వారాల్లోగానే మా పని పూర్తిచేసి బాబాకు తిరిగి అందజేశాం అని డాన్ చెప్పారు. ఆ తర్వాత పబ్లిషన్స్ ద్వారా ప్రింట్ చేయించడం

జరిగింది. గాడ్‌స్పీక్స్‌లో ప్రతి అక్షరం ఎంతో విలువైంది. ఈ గ్రంథంలోని ప్రతి అక్షరం ఒక అణుబాంబుతో సమానం. ఈ అవతార కాలంలో అవతారుడు మానవులకు అందించిన అపూర్వ కానుక భగవద్వచనం. అర్థం అయినా కాకపోయినా ఈ గ్రంథాన్ని ఒక్కసారికి మించి చదమని బాబా పలుమార్లు తన ప్రేమికులకు సూచించారని డాన్ గుర్తుచేశారు. అసమాన్య ప్రతిభావంతుడు డాన్ ఇ- స్టీవెన్స్ బాబా ప్రేమలో నిండుగా తరించాడు. ఆ మహనీయుని మాటలు ఎన్నో అక్షర రూపంలో మనందరికీ అందుబాటులో వున్నాయి. ఇంగ్లీషులో వున్న బాబా సాహిత్యాన్ని పలు దేశీయ భాషల్లోకి అనువదించి ముద్రించాలని అభిలషించాడాయన. ముఖ్యంగా బాబా సాహిత్యం తెలుగులో అనువదించాలని ఎన్నో కలలుగన్నాడు. ఆ మేరకు పలుమార్లు హైదరాబాద్ నగరాన్ని ఆయన సందర్శించాడు. బాబా ప్రేమలో నిండుగా తరించిన ధన్యుడు - డాన్..

## వివాహం

❀ శ్రీమతి బద్దెపురి పద్మ, శ్రీ శంకర్ గార్ల కనిష్ఠ పుత్రుడు చి॥ శ్రీనివాస్ వివాహము చి॥ల॥సౌ॥ రోజ (సప్న) తో అవతార మెహెర్‌బాబా సెంటర్, మెహెర్‌నగర్, శాంతినగర్ రోడ్, సిరిసిల్లలో 05.05.2011, గురువారం రోజున॥ గం॥ 12:35 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపినారు.

❀ శ్రీ అయ్యగారి వెంకట నరసింహారావు, శ్రీమతి స్వర్ణశేషు గార్ల ప్రథమ పుత్రుడు చి॥ వెంకట సూర్య ప్రతాప్ వివాహము చి॥ల॥సౌ॥ స్వాతి తో ఇడెన్ గార్డెన్ ఫంక్షన్ ప్లేస్, కింగ్ కోటి, హైదరాబాద్‌లో 05.05.2011, గురువారం రోజున రాత్రి గం॥ 7:31 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపినారు.

❀ శ్రీ పోతునూరి పిచ్చ హరి, శ్రీమతి దుర్గ గార్ల ఏకైక పుత్రిక చి॥ల॥సౌ॥ మెహెర్ మణి వివాహము చి॥ మెహెర్ బాబు తో వేదధర్మ రక్షణ సభ, శ్రీ కృష్ణ (గురువాయూర్) మందిరం, సీతమ్మధార, నార్త్ఎక్స్‌టెన్షన్, విశాఖపట్నం-13లో 08.05.2011, ఆదివారం రోజున ఉదయం గం॥ 10:43 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపినారు.

❀ శ్రీమతి.....శ్రీ భేరి సత్యసుభద్రరావు దంపతుల ఏకైక పుత్రిక చి॥ల॥సౌ॥ మెహెర్ జ్యోతి వివాహము చి॥ కళ్యాణ చక్రవర్తి తో ప్రహ్లాద కళ్యాణ మండపం, జగదాంబ సెంటర్, విశాఖపట్నంలో 13.05.2011, శుక్రవారం రోజున రాత్రి గం॥ 1:56 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపినారు.

❀ శ్రీమతి మంచినీళ్ళ ధనలక్ష్మి, శ్రీ మంచినీళ్ళ అశ్వర్థ నారాయణ గార్ల ఏకైక పుత్రిక చి॥కుం॥సౌ॥ శ్వేత వివాహము చి॥ మదన్ కుమార్ తో కర్నాటకం వారి శ్రీనివాస పద్మావతి కళ్యాణమండపం క్రిందిభాగం పాతవూరు, అనంతపురంలో 27.05.2011, శుక్రవారం రోజున ఉదయం గం॥ 9:30 నిం॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపినారు.







# లకూటే

**(నోరి హనుమంతరావు)**

అది సెప్టెంబరు నెల.

1940వ దశకం.

మెహెరాబాద్‌లో పెద్దఎత్తున బాబా సహవాస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దేశ విదేశాల నుండి ఎందరో బాబా భక్తులకు ఈ సహవాస్‌కు సంబందించి ఆహ్వానాలు పంపారు. బాబా మండలి సభ్యుడు పెండూ తదితరులందరూ సహవాస్ ఏర్పాటులలో తలమునకలై వున్నారు.

ఇదిలావుంటే అహ్మద్‌నగర్‌లో వుంటున్న **లకూటే దంపతులకు** ఈ సహవాస్‌కు సంబందించి ఆహ్వానం అందదు. ఇది కేవలం యాదృచ్ఛికం. బాబా కార్యదర్శి ఆదీ కే ఇరానీ పొరబాటు వల్ల ఆతనికి ఆహ్వానం అందదు. అంతే తప్ప మరో కారణమంటూ ఏమీ లేదు.

ఇదంతా లకూటే దంపతులకు తెలియదు. అహ్మద్‌నగర్‌లో వుండే మెహెర్‌బాబాకు సన్నిహిత ప్రేమికులైన నౌసర్‌వాన్ సాథే ద్వారా లకూటే 1938లో తొలిసారిగా మెహెరాబాద్‌లో బాబావారి బర్త్‌డే వేడుకలకు హాజరయ్యాడు. అప్పట్నుంటి అడపాదడపా బాబా కార్యక్రమాలకు ఆయన హాజరవుతున్నాడు. ఈ దఫా తనకు బాబా ఆహ్వానం పంపలేదని, బాబా తనని మరచిపోయాడని మధనపడుతూ, ఒకరోజు రాత్రి, ఇక తెలతెలవారుతుందనగా, 3 గంటల సమయంలో భార్య కమలాబాయితో తిరిగి తన మనస్సులోని ఆ బాధను తట్టుకోలేక బాబా మనల్ని మెహెరాబాద్ కార్యక్రమానికి పిలవలేదు. దేశంలో ఎక్కడెక్కడినుంచో బాబా భక్తులు వచ్చే ఏర్పాట్లు చేశారు. పెండూ ప్రతిరోజూ నగర్‌లో ఏవేవో కొనుగోలు చేస్తున్నాడు. పెద్ద ఎత్తున ఖర్చు జరుగుతోంది...అయినా మనల్ని పిలవలేదని తన భార్యతో చెప్పుకుంటాడు. ఆమె భర్తను ఓదార్చే ధోరణిలో **...అంతా అంతే...అందరూ డబ్బున్నవాళ్ళనే పిలుస్తారని సర్దిచెప్పింది. ఫరవాలేదు...ఎందుకు ఊరికే బాబా..బాబా...అంటూ బాధపడతావని విసుక్కుంది. బాధొద్దని వారిస్తూనే బాబా కూడా డబ్బులున్న పెద్దవాళ్ళకే పెద్దపీట వేస్తాడని మనలాంటి పేదవాళ్ళపై ఆయన మాత్రం పెద్దగా పట్టించుకుంటాడని నిందించింది.**

ఇలా సాగిన కమలాబాయి దండకం, తెల్లవారేవరకూ, ఆమెకు ప్రీతిపాత్రంగా ఎన్నో విశేషణాలతో చాలాసేపు కొనసాగింది. ఆ తర్వాత లకూటే లేచి తన పనిలో నిమగ్నమయ్యాడు. ఇదిలావుంటే,ఉదయం సరిగ్గా 6 గంటలకల్లా బాబావారి కారు లకూటే ఇంటి ముందర

ఆగింది. మెహెర్‌బాబా కారు దిగి నేరుగా ఇంట్లోకి వెళ్ళారు. బాబాను చూస్తూనే కమలాబాయ్ తన కళ్ళను నమ్మలేకపోయింది. పంపు దగ్గరకెళ్ళి చల్లని నీళ్ళతో కళు ళ్తుడుచుకుని నిజంగా బాబానే వచ్చారా? లేక కలగంటున్నానా? అని అనుకుంటుంది. తన కళ్ళను తాను నమ్మలేని స్థితిలోవున్న కమలాబాయి, ముఖంపై పడుతున్న కురులు వెనక్కుతీసుకుంటూ.. తన ఎదుట నవ్వుతూ నిలబడిన అవతారుడిని చూస్తూ...ఈయన్నే కదా ..ఇప్పటిదాకా నోటికొచ్చినట్లు నిందించాను. ఎంత పొరబాటయ్యిందని మనస్సులో అనుకుంటుండేగానే....**నన్ను పొగిడేవారిపై కంటే, తిట్టేవారిపైనే నాకు ప్రేమ ఎక్కువ అన్నారు.** ఈ సమయానికి లకూటేని తీసుకుని ఏరుచ్ బాబావున్న చోటకి వచ్చాడు. బాబా తన ఇంటికి రావడంతో అన్నీ మరచిపోయి, అవతారుడిని ప్రేమతో ఆలింగనం చేసుకుని, లకూటే..కమలాబాయిలు ఇద్దరూ బాబా తమ ఇంటికి వచ్చిన ఆనందంలో ఆయనకు కనీసం కూర్చునేందుకు కుర్చీకూడా అప్పటిదాకా వేయలేదని తెలుసుకుని బాధ పడతారు. కమలాబాయి కన్నీరు పెడుతుంది. లకూటే బాబాతో తనను మెహెరాబాద్ కార్యక్రమానికి పిలవలేదని బాబాతో తిరిగి అంటాడు. ఆ కార్యక్రమానికి పిలిచేందుకే నేను వచ్చాను. నీవు తప్పక రావాలి..అని మెహెర్‌బాబా చెప్పి ...నగర్‌లోని తన ప్రేమికులైన సాథా కుటుంబీకులతో కలిసి మెహెరాబాద్ వైపు వెళ్ళారు.

## క్రొత్త వెబ్‌సైట్

**ఆంధ్రా రెస్ట్ హౌసు, మెహెరాబాద్ వారు క్రొత్తగా వెబ్‌సైట్** http://andhraresthouse.blogspot.com ఏర్పాటుచేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. గూగుల్ సెర్చిలో కూడా Andhra Rest House బ్రౌజ్ చేయొచ్చని కార్యదర్శి శ్రీ వై. యస్. రావ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మచిలీపట్నం

మచిలీపట్నం బాబా సెంటర్ కార్యదర్శి శ్రీ గుడివాడ రామచంద్రరావు గారి తల్లి అన్నపూర్ణమ్మ మే 2వ తేదీన బాబాలో ఐక్యమయ్యారని స్థానిక బాబా ప్రేమికులు ఒక ప్రకటనలో తెలిపారు.

## వెంకటేష్ మృతి

**హైదరాబాద్ బాబా ప్రేమికులు శ్రీ వెంకటేష్ స్వల్ప అస్వస్థతతో అకస్మాత్తుగా బాబాలో ఐక్యమయ్యారు. స్థానికంగా** బాబా సెంటర్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వాడాయనని బాబా ప్రేమికులు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని బాబాను ప్రార్థించారు.





# జూబ్లీ బాబా సెంటర్‌లో యువజన సహవాస్

**(సంచారి)**



యువత కోసం హైదరాబాద్‌లోని జూబ్లీ బాబా సెంటర్‌లో ఏప్రిల్ 22న ఉదయం 9 గంటల నుంచీ సాయంత్రం 6 గంటల దాకా ఒక ప్రత్యేక సహవాస్ నిర్వహించారు. 16 – 32 సంవత్సరాల నడుమ వయస్సుగల బాబా ప్రేమిక యువతనందరినీ ఈ సదస్సుకి ఆహ్వానించారు. సుమారు 46 మంది యువతీ యువకులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో బాబావారి కార్యక్రమాల నిర్వహణ, మెహెరుని నామవ్యాప్తి నేటి యువతపైనే ఆధారపడి ఉంటుందని అందరూ అంగీకరిస్తారు. ఆ మేరకు వారిని సంసిద్ధుల్ని చేయాలని, బాబా కార్యక్రమాలలో వారు చురుకుగా పాల్గొనేలా చేస్తూ ఆధ్యాత్మిక చింతనతో పాటు నిర్మాణాత్మక సమాజహిత కార్యక్రమాల్లో ఎలా పాలుపంచుకోవాలో సంక్షిప్తంగా ఈ సదస్సులో తెలియజేశారు.

సుమారు 9 గంటలపాటు నిర్విరామంగా కొనసాగిన ఈ సహవాస్‌లో Qualification of a spiritual aspirant అనే అంశంపై శ్రీ డి. వి. బాలకృష్ణ మెహెర్ PowersPoint presentation ఇచ్చారు. Fortunate slave of a perfect master, Role models of perfect masters, అనే అంశాలపై మెహెర్ కళ్యాణ్, కుమారి మెహెర్‌శ్రీ ప్రసంగించారు. **వర్క్ కల్చర్** అనే అంశంపై శ్రీ ఎం.ఆర్.కె. బాలాజీ, అలాగే, **కార్యకర్తలకు బాబావారి సూచనలు–** శ్రీ బి. రామకృష్ణయ్య, **క్రొత్తవారికి మెహెర్‌బాబాను పరిచయం చేయడమెలా?–** శ్రీ టి.నాగేశ్వరరావు ప్రసంగించారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన డా. టి. రతన్ రెడ్డి యువతరానికి అవసరమైన Communitation skills, Team sprit, Personality Development తదితర అంశాలపై ఆసక్తికరంగా ప్రసంగించారు. యువత తమ సంపూర్ణ విజయావకాశాల కోసం **ముఖంపై చిరునవ్వులు చిందించమని** డా. రతన్ రెడ్డి సలహా ఇచ్చారు. Withiout smile you are not well dressed – అని అయన నిర్వహించారు. ముందుగా, ఈ కార్యక్రమ నిర్వహణ, లక్ష్యాలపై శ్రీ రాజేంద్ర మెహెర్ వివరించారు. 1942 ఏప్రిల్ 3న మెహెర్‌బాబా యువతకిచ్చిన ప్రత్యేక సందేశాన్ని కుమారి మెహెర్ సంప్రీతి చదివి వినిపించారు. డా.అనంతరెడ్డి, సతీష్ తదితరులు ప్రసంగించారు.

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

1939 ఏప్రిల్ మొదటి భాగంలో బాబా బెంగుళూరు వదలి కారులో ఏ విధంగా నెలరోజులు పర్యటించి మెహెరాబాద్ చేరుకున్నారో ఇది వరకే చెప్పడం అయింది. బెంగుళూరు నుంచి బాబా ఈ ప్రయాణం మీద బయలుదేరగానే అక్కడ నుంచి మస్తు ఆశ్రమం బెంగుళూరువదలి మెహెర్‌బాద్‌కి ఏప్రిల్ మొదటి వారంలోనే చేరుకుంది. రెండు మూడు వారాలపాటు మెహెర్‌బాద్ కొండ మీది యిళ్ళలో ఆశ్రమ వాసుల్ని ఉంచి బాబా పనికోసం ఆ స్థలమంతా వీలుగా ఉండేటట్లు తయారుచేయడం ప్రారంభించారు. చట్టి బాబాకి, పూల్ వాలాకి, షరి యత్ ఖాన్‌కి, మహమ్మద్‌కి ఇంకా రామ్‌షీష్‌కి – వీళ్ళంతా బెంగుళూరు నుంచి వచ్చినవాళ్ళు – వీరందరికీ బసలు ఏర్పాటుచేయవలసి వచ్చింది. ఈ మస్తులందరి గురించి రెండో అధ్యాయంలోగాని, బెంగుళూరు ఆశ్రమ చరిత్రలోగాని, అనుబంధంలోగాని వర్ణించి ఉన్నాము గనుక ఇక్కడ ఇంకేమీ వ్రాయదలచుకోలేదు.

మెహెర్‌బాద్ కొండ మీద తెల్లబురుజు ఉన్న భవనానికి వెనుకగా 50 అడుగుల పొడుగు 20 అడుగుల వెడల్పు ఉన్న షెడ్డు ఉన్నది. ఇందులోనే వెనక ఒకప్పుడు ప్రసూతి ఆస్పత్రి ఉండేది. దీని గోడలు ఇసుక రంగులో ఉండే నాటుఇటుకతో కట్టబడినవి. పైకప్పుకి ఇనుపరేకులు వేసేరు. దాని ముందు వెనుకాల ఉన్న కాళీ స్థలంలో గాలికి ఎప్పుడూ దుమ్ము నాలుగు మూలలకీ కొట్టుకువస్తుంది. మిగిలిన రెండువైపులా చిన్న చిన్న షెడ్డులన్నాయి. ఒక మూలలో ప్రవేశ ద్వారానికి సమీపంలో స్నానాల గది ఉంది. ఈ మస్తులతో బాబా పనిచేసేటప్పుడు ఈ సౌకర్యం చాలా అవసరమయినది. ఈ అయిదుగు మస్తులు బెంగుళూరు ఆశ్రమంనుంచి ఇక్కడకు రాగానే దొడ్లో ఉన్న ఈ చిన్న గదులలో వారిని బసచేయించారు. బెంగుళూరులో ఉండేదానంతటి సందడిగా లేకపోయినా దానిలాంటిదే ఒక మస్తు హొటలు ఏర్పాటుచేశారు.
మస్తులందరికీ దగ్గరగా ఉండడం కోసం పెద్ద షెడ్‌లో ఒక గది ప్రత్యేకంగా బాబా కోసం తయారు చేశారు. మే నెల మొదటి వారంలో బాబా వచ్చారు. ఆనంద లోయలో కొద్దిరోజులు విశ్రాంతి తీసుకున్నాక వెంటనే కొండ మీది పాత ఆస్పత్రి భవనంలో ఏకాంతవాసం ప్రారంభించేరు. ఆయన మస్తులతో ప్రతిరోజూ పనిచేసేవారు. మస్తు ఆశ్రమంలో ఉండే మండలివారు, ఇంకా ఇతరులు ఒకరిద్దరు మాత్రం ఆయన్ని రోజూ చూస్తూండేవారు. నిరంతరము బాబా కొరకు సన్నిహితంగా పనిచేసేవారు తెల్లవారుజామునే లేవడం వాళ్లకి త్వరగా అలవాటయిపోయింది. మామూలు మనుష్యులు అప్పటికింకా





కొంతసేపు నిద్రపోయే సమయం ఉంటుందన్న మాట. మెహెరాబాద్ మస్తు ఆశ్రమం నెలకొన్న కొన్ని వారాలు మొదట్లో ఆశ్రమ కార్యాలు చరిత్రాత్మకంగా సాగిపోతూండేవి. మొదటి కొద్ది రోజులలో బాబా చీకటితో 5:30 గంటలకే మస్తులకి స్నానం చేయించడానికి వచ్చేవారు. బాబాకి అది మామూలుగా పని ప్రారంభించే సమయమే. ఈ ప్రకారం ఒకవారం జరిగింది. ఆ తరువాత ముందుచెప్పకుండానే ప్రతిరోజూ ఇంకా పెందలకడనే వచ్చేవారు. ఆఖరికి అర్ధరాత్రి 12:30 గంటలకే వచ్చేసేవారు. ఈరోజుల్లోనే చట్టిబాబాని 150 మొదలు 200 బాల్చీల నీటితో స్నానం చేయించేవారు. ఆశ్రమం పని వారలతో బాబా వచ్చిన వెంటనే పని ప్రారంభించడానికి అన్నీ సిద్ధంగా వుంచమని చెప్పేవారు. యుద్ధసమయాల్లో అత్యయిక పరిస్థితులకు లొంగి అలవాటు పడ్డట్టే కార్యక్రమంలో ఈ అసాధారణమయిన మార్పు. పనిచేసే విధానంలో తెచ్చిపెట్టిన ఈ చురుకువల్ల పగలుకానీ రాత్రికాని ఏ సమయంలోనైనాసరే బాబా నుండి ఒక్క కబురు రాగానే కార్యక్రమంలో ఏదయినా క్రొత్త పరిస్థితి ఎదుర్కోడానికి గాని దేనికయినాసరే కార్యరంగంలోకి దూకడానికి సంసిద్ధంగా ఉండాలి అక్కడి పనివాళ్ళు. ప్రపంచం కదిలించేసే గొప్పవ్యక్తిలో ఉండేలక్షణాల్లో స్థాపించబడిన పద్ధతి తల్లక్రిందులయేటంత తీవ్రమయిన మార్పులు తేవడం ఒకటి. లెక్కకు మిక్కిలియగు ముందు తరములవారి కొరకు ఒక నవజీవన విధానాన్ని మలచే బాబా నిస్సందేహంగా మొదట్లో ఈ పాతుకుపోయిన పాతపద్ధతులు సమూలంగా నాశనం చేయవలసివున్నది. 1939 ఏప్రిల్ మొదటి భాగంలో బాబా బెంగుళూరు వదలి కారులో ఏ విధంగా నెలరోజులు పర్యటించి మెహెరాబాద్ చేరుకున్నారో ఇది వరకే చెప్పడం అయింది.

ఈ మస్తు ఆశ్రమంలో ఏకాంత వాసం చేస్తూ పని సాగిస్తున్న మొదటి ఆరువారాల కాలంలోనే యూరపులో యుద్ధం జరుగుతున్న సందర్భంలో బెల్జియం ఓడిపోయి, ఫ్రాన్సు కొద్ది భయంకరమైన వారాలలోనే మట్టిపాలయి పోయింది. ఆ రోజుల్లో బాబాని కనిపెట్టుచున్నవారు చెప్పేవారు. ఆయన ఒక అట్లాసు తన ప్రక్కన ఉంచుకొని ప్రతి రోజూ వార్తా పత్రికల వార్తలను చూస్తూ ఉండేవారట. ఆ సమయంలోనే మెహెరాబాదులో ఆశ్రమంలో జూన్ 9వ తేదీ రాత్రి చట్టిబాబా ఆకస్మాత్తుగా ఒక ఉద్వేగానికిలోనై సందిగ్ధావస్థలో పడ్డాడు. బాబా ఫ్రాన్సుతో అతనికి ఉన్న ఆధ్యాత్మిక సంబంధం గురించి అప్పుడు చెప్పేరు.

చట్టిబాబా గురించి విపులంగా వివరించిన రెండవ అధ్యాయంలో ఈ సంగతి వ్రాయబడింది. జూన్ నెల మొదటిలో ఈ ఆశ్రమ చరిత్రలో ఒక భంగం ఏర్పడింది. పూల్‌వాలను బెల్గాం పంపించివేసి బాబా ఎవరూ అనుకోకుండా కలకత్తా వెళ్ళేరు.

ఆరవ భూమికలోని గొప్పజలాలీ మస్తు అయిన కరీమ్‌బాబాను అక్కడే మొట్ట మొదట బాబా కలుసుకున్నారు. **(సశేషం)**

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్‌వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.

మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,

అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.





# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.